
ఒక వ్యక్తికి తెలిసిన తప్పును అత నికి చెప్పవద్దు. తాను చేసిన తప్పు గురించి అతనికి తెలిసి కూడా దా నిని ఎత్తిచూపడం వల్ల ప్రయోజ నం ఏమిటి? ఇలా చేయడం ద్వా రా, మీరు వారిలో మరింత అపరా ధభావాన్ని, ఆత్మరక్షణను లేదా కో పాన్ని మాత్రమే పెంచుతారు, ఇది మరింత దూరాన్ని సృష్టిస్తుంది. తె లియని, కానీ తెలుసుకోవాల ను కునే వ్యక్తి యొక్క తప్పును మా త్రమే మీరు ఎత్తిచూపాలి. తెలిసి కూడా, మీకు తెలియకూడదని కో రుకునే వ్యక్తి యొక్క తప్పును ఎత్తి చూపవద్దు. తరచుగా ప్రజలకు తా ము చేసిన తప్పులు తెలుసు, కానీ మీరు వారికి చెప్పడం వారు ఇష్టప డరు. మీ వ్యాఖ్యల ప్రయోజనం గురించి ఆలోచించండి. ఒక వ్యక్తి యొక్క తప్పును ఎత్తిచూపే ముం దు, మీ వ్యాఖ్యలు ఏ విధంగానైనా పరిస్థితిని మెరుగుపరచడానికి, ప్రే మను పెంపొందించడానికి లేదా సా మరస్యాన్ని తీసుకురావడానికి స హాయపడతాయో లేదో చూడండి. ఒక ఉదార స్వభావం గల వ్యక్తి ఇ తరుల తప్పులను ఎత్తిచూపి వా రిలో అపరాధభావాన్ని కలిగిం చరు. బదులుగా, వారు మాటల తో కాకుండా వైఖరుల ద్వారా క రుణ మరియు శ్రద్ధతో వారిని సరిదిద్దుతారు.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ




www.prajadeevena.com

# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 156 | సోమవారం | 6 ఏప్రిల్ 2026 | పేజీలు : 04 వెల ₹5




04

## తృణమూల్ పతనం ఖాయం

ఎన్నికల తర్వాత బెంగాల్ నుండి భయం పారిపోతుంది

తృణమూల్ కాంగ్రెస్ పతనం ఖాయమైంది

ఈ నెలలోనే మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం

కూచ్ బెహార్ ఎన్నికల సభలో ప్రధాని మోడీ



02

## ఆ ఐదుగ్రామాల అప్పజెప్పండి

భద్రాచలంను ఆనుకొని ఉన్న గ్రామాల విషయమై కేంద్ర మంత్రి అమిత్‌షాకు రాష్ట్ర మంత్రి తుమ్మల లేఖ

# ప్రజాస్వామ్యానికి ప్రతిబింబం న్యాయవ్యవస్థ

## తెలంగాణ హైకోర్టు దేశంలోనే అత్యుత్తమం కానుంది

ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తుంది

డైనమిక్ సీఎం రేవంత్‌రెడ్డి కృషి అభినందనీయం

రూ.2500 కోట్లకు పైగా నిధులు మంజూరు చేశారు

సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్

జోన్-2 భవనాలకు శంకుస్థాపన చేసిన సీజేఐ

సాధారణ పౌరుడికి చివరి ఆశ కోర్టు న్యాయవ్యవస్థకు అత్యున్నత గౌరవాన్నిస్తాం

దేశంలోనే అత్యుత్తమ హైకోర్టు భవనాన్ని సకల సౌకర్యాలతో విశాలంగా నిర్మిస్తున్నాం

2027 డిసెంబరు కల్లా నిర్మాణాలన్నీ పూర్తి: రేవంత్



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** "అందరికీ న్యాయం అనే లక్ష్యంతో ప్రతి రాష్ట్రానికి హైకోర్టు ఏర్పాటు చేయాలని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. కానీ, ఆ లక్ష్యం సాకారం కావాలంటే సరైన మౌలిక వసతులు అవసరం. తెలంగాణలో ఆ లక్ష్యం క్రమంగా ఆచరణలోకి వస్తోంది" అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. రాజేంద్రనగర్‌లో 60 ఎకరాల్లో నిర్మించనున్న హైకోర్టు జోన్-2 భవనాలకు ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ప్రసంగం ఆయన మాటల్లోనే.. 'నా న్యాయ సేవా జీవితంలో ఓ విషయం గమనించాను. ప్రతి కార్యక్రమం మూడు దశల్లో ముందుకు సాగుతుంది. ప్రారంభం లక్ష్యాన్ని తెలియజేస్తుంది. మధ్యస్థ దశ పట్టుదలను చూపిస్తుంది. చివరికి ఫలితం ఆ వాగ్దానం నెరవేరిందా? అనే విషయాన్ని నిర్ధారిస్తుంది. ప్రస్తుతం మనం అలాంటి కీలకమైన దశలో ఉన్నాం. జోన్-1 నిర్మాణం

మిగతా 2 లో



02

## మైదానాల్లోకి యువత అడుగిడాలి

క్రీడల్లో రాణించే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది..

హైదరాబాద్ ఒకప్పుడు ఇండియన్ ఫుట్‌బాల్‌కు నర్సరీ

దేశంలోనే అగ్రశ్రేణి క్రీడాకారులను అందించింది

డ్రగ్స్ కల్చర్‌పై ఉక్కుపాదం మోపుతాం: సీఎం రేవంత్‌రెడ్డి



04

## జలసంధిని తెరవకపోతే జీవితం ఇక నరకమే

### తీవ్ర అసహనంతో ట్రంప్ బూతులు

వెంటనే జలసంధిని తెరవకపోతే నరకంలో జీవించాల్సి వస్తుంది

మంగళవారం ఇరాన్‌లో బ్రిడ్జిడే,పవర్ ప్లాంట్ డే.. అన్నీ పేల్చేస్తాం

చమురును స్వాధీనం చేసుకుంటాం.. టెహ్రాన్‌లో భారీ దాడి చేశాం

కొందరు ఇరాన్ అధికారుల చర్చలు.. సోమవారం ఒప్పందానికి అవకాశం

ఇరాన్‌లో తిరుగుబాటుదారులకు ఆయుధాలు పంపాం..

కానీ మధ్యలో కుర్దులు తీసేసుకున్నట్టున్నారు: ట్రంప్

మా కొంప ముంచుతున్న యుద్ధం మాకు రావాల్సిన ఆయుధాలు ఇరాన్‌పై వాడుతున్నారు: జెలెన్‌స్కీ

*హోర్ముజ్ జలసంధి మూసివేత తదనంతర పరిణామాలు, ఇరాన్ నుంచి వరుసగా ఎదురుదెబ్బల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నియంత్రణ కోల్పోయారు. ఒప్పందానికి రావాలంటూ తాను పెట్టిన గడువు ముగుస్తున్నా ఇరాన్ స్పందించకపోవడంతో సహనం కోల్పోయి బూతులు లంకించుకున్నారు. 'ఆ ఫ..గ్ హోర్ముజ్ జలసంధిని తెరవండి.. యూ బా..ర్డ్స్. లేకపోతే నరకంలో జీవించాల్సి వస్తుంది' అని తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేస్తూ అసభ్య పదజాలంతో ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు.*

04

## హోర్ముజ్ ఏమోకానీ నరకానికి నడిపిస్తాం

ట్రంప్ హెచ్చరికలు మతితప్పిన మూర్ఖపు వ్యాఖ్యలు: ఇరాన్

## భూ కుంభకోణంలో పొంగలేటి హస్తం



03

తెరవెనుక మంత్రి పొంగులేటి వర్గం

373 ఎకరాల సర్కారు భూమిపై అధికార పార్టీ నేతల కన్ను

హైడ్రాకు ఈ కబ్జాలు కనబడవా..?

బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు

*రంగారెడ్డిజిల్లా నాదర్‌గుల్‌లో రూ. 7వేలకోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు అధికార పార్టీ నేతలు తెరలేపారని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. సర్వేనంబర్ 613 (కొత్త సర్వేనంబర్ 119)లో ఉన్న 373 ఎకరాల భూకబ్జా వెనుక మంత్రి పొంగులేటి పలు కంపెనీలకు చెందిన పెద్దలు ఉన్నారని అన్నారు.*



02

## జూరాలపై బ్రిడ్జి కమ్ బరాజ్

అనువైన స్థలం ఎంపిక చేయండి

ఉన్నతస్థాయి సమీక్షలో రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్

## పదవుల కోసం పార్టీలు మారను

కేసీఆర్ నా వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు

అలాంటి పార్టీలోకి నేను వెళతానా?

సోషల్ మీడియాలో దుష్ప్రచారం: ఈటల

## ప్రతిపక్షాల చేతుల్లో మరో పురపాలిక

బీజేపీ, బీఆర్ఎస్ కూటమికే దక్కిన మున్సిపల్ పీఠం

చైర్పర్సన్ బీజేపీ కౌన్సిలర్ అంకం మౌనిక

వైస్ చైర్మన్ బీఆర్ఎస్ కౌన్సిలర్ మహ్మద్ షోహెబ్

కాంగ్రెస్‌కు చేజారిన చివరి అవకాశం

50 రోజుల ఉత్కంఠకు తెర





03

*నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ ఎన్నికపై నెలకొన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరవీడింది. బీజేపీ, బీఆర్ఎస్ కూటమి మున్సిపల్, పగ్గాలు కైవసం చేసుకుంది. శనివారం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా గందరగోళం, ఉద్రిక పరిస్థితులు నెలకొనగా ఆదివారానికి ఎన్నిక వాయిదా వేశారు. ఆదివారం మధ్యాహ్నం 12.30కు ఖానాపూర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చేతులెత్తే విధానం ద్వారా చైర్పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.*

# ప్రజాస్వామ్యానికి ప్రతిబింబం న్యాయవ్యవస్థ

మొదటి పేజీ తరువాయి

కొనసాగుతుండగా, జోన్-2కు శంకుస్థాపన చేస్తున్నాం. ప్రజలకు కోర్టు అంటే బెంచ్, జాతీయ చిహ్నం, విచారణలు మాత్రమే కనిపిస్తాయి. కానీ, ఆ కోర్టును నడిపించే ఒక పెద్ద వ్యవస్థ వెనక ఉంటుంది. జడ్జిలు నివసించే భవనాలు, శిక్షణ కేంద్రాలు, పాత తీర్పులను భద్రపరచడం ఎంతో కీలకమైన అంశాలు. అలాంటి నిర్మాణాలకు శ్రీకారం చుడుతున్నాం.'



**ఇది రాజ్యాంగబద్ధమైన బాధ్యత..**

ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు. రాజ్యాంగబద్ధమైన బాధ్యత. అందరికీ న్యాయం అనే లక్ష్యంతో ప్రతి రాష్ట్రానికి హైకోర్టు ఏర్పాటు చేయాలని రాజ్యాం గ నిర్మాతలు భావించారు. తెలంగాణలో ఆ లక్ష్యం క్రమంగా ఆచరణలోకి వస్తోంది. 40ఎకరాల్లో జోన్-1 పనులు వేగంగా సాగుతున్నాయి. అదే సమయంలో జోన్-2 కూడా ప్రారంభమవుతోంది. ఇది చాలా సరై న నిర్ణయం. ఎందుకంటే ప్రస్తుత హైకోర్టు భవనం అవసరాలకు సరిపోవడం లేదు. రాబోయే 100 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్మాణం చేపట్టాలి. పెద్ద చెట్టు నిలబడడానికి వేర్లు ఎంత ముఖ్య మో, ఈ నిర్మాణమూ అంతే ముఖ్యమైనది. సుమా రు 60 ఎకరాల్లో 57 నిర్మాణాలు చేస్తారు. ఇది దేశంలోనే అత్యుత్తమ హైకోర్టు అవుతుందని, ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని విశ్వసిస్తున్నా.

**న్యాయ స్వతంత్రతకు వసతులు కీలకం..**

న్యాయ స్వతంత్రతకు సరైన వసతులు కూడా కీలకం. మొత్తం 100 ఎకరాల క్యాంప్‌సలో అన్ని విభాగాలు ఒకే ప్రాంగణంలో ఉంటాయి. దీంతో న్యా యవ్యవస్థ స్వతంత్రంగా పనిచేయగలదు. జోన్-2లో నిర్మించనున్న ఆడిటోరియం నాకు ప్రత్యేకంగా ప్రియమైనది. ఇక్కడ న్యాయ శిక్షణ కార్యక్రమాలు, సదస్సులు జరుగుతాయి. మూడు అంతస్తుల సెంట్రల్ రికార్డు గది కూడా అత్యంత కీలకం. పాత తీర్పుల ప్రతులు భద్రంగా ఉండడం న్యాయ వ్యవస్థ స్థిరత్వానికి అవసరం.

**సీఎం రేవంత్‌రెడ్డి కృషి అభినందనీయం..**

ఈ ప్రాజెక్ట్ 2009లో ప్రారంభమైంది. అప్పుడు జరిగిన అగ్ని ప్రమాదం తర్వాత కొత్త క్యాంపస్ అవసరం ఏర్పడింది. 17 ఏళ్ల కృషి తర్వాత ఈ దశకు చేరుకున్నాం. డైనమిక్ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రూ.2500 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయడం అభినందనీయం. న్యాయవ్యవస్థ, ప్రభుత్వం కలిసి పనిచేస్తే రాజ్యాంగం సజీవం గా ఉంటుంది. ఈ నిర్మాణం మన కాలానికే కాదు, భవిష్యత్ తరాలకు కూడా. తెలంగాణ ప్రజలు మెరుగైన న్యాయ సదుపాయాలను ఆశించే హక్కు కలిగి ఉన్నారు. ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా పూర్తయితే, భవిష్యత్ తరాలు మన కృషిని గుర్తిస్తాయి.





## సాధారణ పౌరుడికి చివరి ఆశ కోర్టు

**దేశంలోనే అత్యుత్తమ హైకోర్టు భవనాన్ని సకల సౌకర్యాలతో విశాలంగా నిర్మిస్తున్నాం**

**2027 డిసెంబరు కల్లా పూర్తి**

**హైకోర్టు జోన్-2 భవన సముదాయాల శంకుస్థాపనలో సీఎం రేవంత్‌రెడ్డి**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సాధారణ పౌరుడికి కోర్టు చివరి ఆశ, చివరి ఆశ్రయం అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వందకు పైగా ఎకరాల్లో నిర్మించనున్న తెలంగాణ హైకోర్టు భవన సముదాయం దేశంలోనే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని పేర్కొన్నారు. గతంలో అనేక ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టును చేపట్టినా.. కొన్ని కారణాల వల్ల ఆ అవకాశం తమ ప్రభుత్వానికి దక్కిందని, దీనిని తాము గౌరవంగా భావిస్తున్నామని చెప్పారు. ఆదివారం రాజేంద్రనగర్‌లో నిర్మించనున్న హైకోర్టు జోన్-2 భవన సముదాయాల శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. దేశంలోని అగ్రశ్రేణి న్యాయకోవిదులతో కలిసి ఉ ఒడటం తనకెంతో గౌరవంగా ఉందని, ఇలాంటిరోజు నాయకుల జీవితంలో చాలా అరుదుగా వస్తుందని అన్నారు. ఒక దేవాల యం, మసీదు, చర్చి, గురుద్వారా నిర్మించడం గొప్ప విషయమని, కానీ.. ఒక కోర్టు సముదాయాన్ని నిర్మించడం, న్యాయం కోసం ఒక ప్రాంగణం సృష్టించడం అన్ని మతాల ప్రజల కోసం ఒక పవిత్ర స్థలా న్ని నిర్మించినట్లేనన్నారు. "కొత్త హైకోర్టు నిర్మాణాన్ని ప్రారంభించడం మా ప్రభుత్వానికి ఒక గొప్ప అవకాశం. ఈ కొత్త హైకోర్టు సమాజానికి, ప్ర జాస్వామ్యానికి ప్రతీకగా మారుతుంది. ఇది పేదలు, బలహీనులు న్యాయం కోసం వచ్చే వేదికగా ఉంటుంది. రాబోయే వందేళ్లపాటు అణగారిన వారు ఈ న్యాయ మందిరానికి వచ్చి తమ వేదనను వినిపించుకుంటారు. ఈ భవనం కేవలం ఒక నిర్మాణం కాదు. ఇది మా ప్రభుత్వ ప్రజాస్వామ్య విలువలకు ప్రతిబింబం. మా ప్రభుత్వం న్యాయవ్యవస్థకు అత్యున్నత గౌరవాన్నిస్తుంది. న్యాయవ్యవస్థకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించడం కార్యనిర్వాహక విభాగం బా ధ్యతగా మేము భావిస్తున్నాం" అని సీఎం వివరించారు.

**దేశంలోని అతిపెద్ద భవనాల్లో ఒకటిగా..**

తెలంగాణలో నిర్మిస్తున్న హైకోర్టు భవన సముదాయం దేశంలోనే అతిపెద్ద భవనాల్లో ఒకటిగా, ఆధునిక మౌలిక వసతుల పరంగా ఒక ప్రమాణం గా నిలుస్తుందని సీఎం రేవంత్ అన్నారు. 2023 డిసెంబరులో తమ ప్రభుత్వం ఏర్పడినప్పుడు తీసుకున్న మొదటి నిర్ణయాల్లో ఇది కూడా ఒకటి అని, ఈ ప్రాజెక్టు కోసం రాజేంద్రనగర్‌లో 100 ఎకరాలకు పైగా భూమిని కేటాయించామని తెలిపారు. ఇప్పటి కే జోన్-1లో కోర్టు భవనాల పనులు వేగంగా కొనసాగుతు న్నాయని, ఇప్పుడు జోన్-2లో నివాస భవనాలకు శంకుస్థాపన చేస్తున్నామని చెప్పారు. 2027 డిసెంబరు నాటికి అన్ని నిర్మాణాలనూ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యా ప్తంగా 49 కోర్టుల నిర్మాణం, అనేక నివాస సముదాయాల పనులు కొనసాగుతు న్నాయని పేర్కొన్నారు. "అన్ని వ్యవస్థలు పరస్పర గౌరవంతో కలిసి పనిచేయాలి. విభేదాలను నివారించాలి. మేము కేవలం తీర్పులను మాత్రమే కాకుండా, న్యాయవ్యవస్థ అభిప్రాయాలకు కూడా అత్యున్నత గౌరవం ఇస్తాం. ఈ రోజు హైదరాబాద్‌కు ఒక సుదినం. వచ్చే శతాబ్దం కోసం ఒక అద్భుతమైన నిర్మాణానికి పునాది వేస్తు న్నాం. ఇది ప్రజా జీవితానికి ఒక కీలక స్తంభంగా నిలుస్తుంది. మీ అందరితో కలిసి ఇక్కడ ఉండటం అదృష్టంగా భావిస్తున్నాను. అన్నింటికంటే ముఖ్యమైన 'న్యాయం' అనే స్ఫూర్తితో మనమందరం ఈ రోజును జరుపుకొందాం" అని సీఎం అన్నారు.

# దేశానికే హైదరాబాద్ ఆదర్శంగా నిలవాలి



**క్రీడల్లో చైనాను అధిగమించాలి**

**గచ్చిబౌలి స్పోర్ట్స్ విలేజ్ అభివృద్ధికి బ్లూ ప్రింట్ సిద్ధం**

**జూన్ 2న సమగ్ర అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ఒలింపిక్స్ స్థాయి సదుపాయాలతో ఆర్కిటెక్చర్**

**తెలంగాణ స్పోర్ట్స్ బోర్డు భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి**

**ప్రముఖ కార్పొరేట్ సంస్థ సహకారంతో స్పోర్ట్స్ విలేజ్**

**రూ.700 కోట్లతో ప్రణాళిక!**

**స్టేడియానికి ఆ సంస్థ పేరు!**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ప్రపంచంలోనే అత్యుత్తమ స్పోర్ట్స్ విలేజ్‌గా గచ్చిబౌలి క్రీడా సముదాయాన్ని తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్రీడారంగం మౌలిక సదుపాయాల కల్పనలో చైనాను హైదరాబాద్ అధిగమించాలని ఆకాంక్షించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో తెలంగాణ స్పోర్ట్స్ బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. క్రీడారంగంలో దేశానికే ఆదర్శప్రాయంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలనేది తన అభిమతమని, అందుకు తగ్గట్టుగా స్పోర్ట్స్ బోర్డు విలువైన సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు. ఈ ఏడాది జూన్ 2న గచ్చిబౌలి క్రీడా సముదాయం సమగ్ర అభివృద్ధికి శంకుస్థాపన చేయనున్నామని, ఆలోపు పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని బోర్డును ఆదేశించారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి నేరుగా హెలికాప్టర్‌లో గచ్చిబౌలి స్టేడియానికి క్రీడాకారులు చేరుకునేలా హెలీప్యాడ్‌తో సహా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సకల సౌకర్యాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే గచ్చిబౌలి క్రీడాగ్రామం అభివృద్ధికి అవసరమైన ఆర్కిటెక్చర్ బ్లూ ప్లింట్ సిద్ధమైందని, దీనికి బోర్డు సభ్యుల ఆలోచనలు కూడా జోడించాలని సూచించారు. ఈ క్రీడాగ్రామం అభివృద్ధి, నిర్వహణకు భవిష్యత్తులో నిధుల కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించే స్థాయికి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలనేది తన దీర్ఘకాలిక లక్ష్యమన్నారు. సమావేశంలో తెలంగాణ స్పోర్ట్స్ బోర్డు సభ్యులు అపోలో లైఫ్ ఈడీ కొణిదెల ఉపాసన, సన్‌రైజర్స్ హైదరాబాద్ సహ యజమాని కావ్య మారన్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టు యజమాని సంజీవ్ గోయెంకా, పారిశ్రామికవేత్త చింత శశిధర్, క్రీడాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయే శ్ రంజన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**రూ.700 కోట్లతో అభివృద్ధి..!**

గచ్చిబౌలి క్రీడా సముదాయం అభివృద్ధికి రూ.700 కోట్లతో ప్రభుత్వం సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసినట్టు సమాచారం. భారత్‌కు చెందిన ఒకప్రముఖ కార్పొరేట్ సంస్థ సహకారంతో గచ్చిబౌలి స్పోర్ట్స్ విలేజ్ రూపురేఖలను మార్చనున్నట్లు తెలుస్తోంది. పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే కార్యకలాపాలు నిర్వహించనున్నారని, క్రీడా సముదాయానికి మాత్రం ఆ సంస్థ పేరును పెట్టనున్నారని సమాచారం. ఒక చోట ఆ సంస్థ వ్యవస్థాపకుడి విగ్రహం కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆఫ్ తెలంగాణ'ను గచ్చిబౌలి క్రీడా సముదాయంలో ఈ నెలఖారున ప్రారంభించడానికి రంగం సిద్ధమైంది. క్రీడా సముదాయం లోని స్పోర్ట్స్ టవర్‌లో 2, 3వ అంతస్తుల్లో తాత్కాలికంగా యూనివర్సిటీ కార్యకలాపాలు నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేశారు. పూర్తి స్థాయి కార్యకలాపాల నిర్వహణకు మరో రెండేళ్లు సమయం పట్టనుండగా, మొదటి దశలో తొమ్మిది నెలల వ్యవధితో కూడిన రెండు పీజీ సర్టిఫికెట్ కోర్సులను 25 నుంచి 35 మంది విద్యార్థులతో ప్రారంభించనున్నారు.

# మైదానాల్లోకి యువత అడుగిడాలి

**క్రీడల్లో రాణించే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది..**

**హైదరాబాద్ ఒకప్పుడు ఇండియన్ ఫుట్‌బాల్‌కు నర్సరీ**

**దేశంలోనే అగ్రశ్రేణి క్రీడాకారులను అందించింది**

**డ్రగ్స్ కల్చర్‌పై ఉక్కుపాదం మోపుతాం: సీఎం రేవంత్‌రెడ్డి**




**ప్రజా దీవెన, హైదరాబాద్ :** యువత పబ్ కల్చర్‌ను వదిలి క్రీడా మైదానాల్లోకి రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ ఒకప్పుడు ఇండియన్ ఫుట్‌బాల్‌కు నర్సరీగా ఉండేదని, మళ్లీ ఆ పూర్వవైభవం తీసుకురావడమే తమ లక్ష్యమని అన్నారు. ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 74వ బీఎన్.మల్లిక్ మెమోరియల్ ఆలిండియా పోలీస్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ -2026 ముగింపు కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరం 1950-60 కాలంలో దేశంలోనే అగ్రశ్రేణి క్రీడాకారులను అందించిందని తెలిపారు. 1966 ఒలింపిక్స్‌లో ఆడిన భారత ఫుట్‌బాల్ జట్టులో ఏడుగురు ఆటగాళ్లు హైదరాబాదీలే కావడం మనకు గర్వకారణమన్నారు. హైదరాబాద్ పోలీస్ ఫుట్‌బాల్ జట్టుకు కూడా దేశంలో మంచి పేరుందన్నారు. యువత నెమ్మదిగా క్రీడలకు దూరమవుతున్నారని, క్రీడా మైదానాలను వదిలిపెట్టి తప్పు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "దక్షిణ కొరియాలో స్పోర్ట్స్ యూనివర్సిటీని నేను సందర్శించాను. 30 ఎకరాల్లో ఉన్న స్పోర్ట్స్ యూనివర్సిటీ అనేక బంగారు పతకాలు సాధించింది. 140 కోట్ల జనాభా ఉన్న మన దేశం నుంచి ఒక్క బంగారు పతకం కూడా సాధించలేకపోయాం. నాలుగు కోట్ల జనాభా ఉన్న సౌత్ కొరియా 30కి పైగా పతకాలు సాధించింది" అని సీఎం వివరించారు. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో (పీపీపీ) ఏర్పాటయ్యే ఈ యూనివర్సిటీలో ప్రముఖ క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు బోర్డు సభ్యులుగా ఉండి.. యు-వతకు శిక్షణ ఇస్తారని చెప్పారు.



**పంజాబ్‌లా మారనివ్వం..**


యువత డ్రగ్స్, పబ్ కల్చర్‌కు బానిసలవుతున్న తీరుపై సీఎం రేవంత్ ఆందోళన వ్యక్తం చేశారు. బాగా చదువుకున్న వారే డ్రగ్స్ బారిన పడుతుండటం దురదృష్టకరమన్నారు. 'ఒకప్పుడు వీరులను అందించిన పంజాబ్.. డ్రగ్స్ వల్ల ఎలా దెబ్బతిన్నదో చూస్తున్నాం. మన రాష్ట్రాన్ని మరో పంజాబ్‌గా మారనివ్వం' అని అన్నారు. డ్రగ్స్, సైబర్ నేరాలను నియంత్రించడం పోలీసులకు సవాల్‌గా మారిందని, ఏఐ వంటి సాంకేతికతను జాగ్రత్తగా వాడాలని సూచించారు. క్రీడల్లో రాణించే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రకటించారు. బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం, రూ.2 కోట్ల నగదు పురస్కారం ఇచ్చామని, క్రికెటర్ సిరాజ్‌కు నిబంధనలు సడలించి మరీ డీఎస్పీ ఉద్యోగం ఇచ్చామని గుర్తు చేశారు. పారా ఒలింపియన్ దీప్తికి కూడా గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. తెలంగాణ బిడ్డలకు ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీని కలిసే అవకాశం కల్పించి.. యువతలో స్ఫూర్తి నింపామని అన్నారు. క్రీడల్లో రాణించే రాష్ట్ర యువతకు ఉ ద్యోగాలు రావడం ఖాయమన్నారు.

# జూరాలపై బ్రిడ్జి కమ్ బరాజ్

**అనువైన స్థలం ఎంపిక చేయండి**

**ఉన్నతస్థాయి సమీక్షలో రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** జూరాల ప్రాజెక్టుకు ఎగువన కృష్ణానదిపై బ్రిడ్జి కమ్ బరాజ్ నిర్మించడానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని ఉన్నతాధికారులను రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. జూరాలకు ఎగువన బ్రిడ్జి కం బారాజ్ నిర్మించాలని ఆదివారం జలసౌధలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. అలాగే యుద్ధ ప్రాతిపాదికన జూరాల ప్రాజెక్టుకు మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. ప్రాజెక్టులు, చెరువుల్లో పూడికను తొలగించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు. జూరాల ప్రాజెక్టులో 1.66 టీఎంసీల నీరు నిల్వ ఉందని, నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి 0.5 టీఎంసీల ఊటనీరు వచ్చే అవకాశం ఉందని మంత్రికి అధికారులు వివరించారు. సకాలంలో ఈ నీరు రాకుంటే తాగునీటి అవసరాలకు 0.5 టీఎంసీల కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. గత ఏడాది కర్ణాటక నుంచి ఒక టీఎంసీ నీటిని విడుదల చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. చివరి దశలో ఉన్న ఆయకట్టు పంటలకు భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల నుంచి సాగునీరు సరఫరాకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రణాళికాబద్ధంగా పంటల సాగునీటిని సమర్థంగా వినియోగించే బాధ్యతను ఆయా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్లు స్వయంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని జలాశయా ల్లో పూడిక తొలగింపునకు చర్యలు చేపట్టాలన్న మంత్రి ఉత్తమ్.. అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.



# భూ కుంభకోణంలో పొంగులేటి హస్తం

**తెరవెనుక మంత్రి పొంగులేటి వర్గం**

**373 ఎకరాల సర్కారు భూమిపై అధికార పార్టీ నేతల కన్ను**

**హైడ్రాకు ఈ కబ్జాలు కనబడవా..?**

**బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రంగారెడ్డిజిల్లా నాదర్‌గుల్‌లో రూ. 7వేలకోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు అధికార పార్టీ నేతలు తెరలేపారని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. సర్వేనంబర్ 613 (కొత్త సర్వేనంబర్ 119)లో ఉన్న 373 ఎకరాల భూకబ్జా వెనుక మంత్రి పొంగులేటి పలు కంపెనీలకు చెందిన పెద్దలు ఉన్నారని అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తరతరాలుగా ఆ భూముల్లో సాగు చేసుకుంటున్న 600 మంది పేద రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ, బౌన్సర్లు, పోలీసులతో దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. "అక్కడ 40ఏళ్లుగా సాగుచేసుకుంటున్న కౌసల్య, మమతలాంటి మహిళా రైతులను రూ. 5-10లక్షలు ఇచ్చి పంపించేందుకు చూస్తున్నారు. బోర్లు, కంచెలు ధ్వంసం చేస్తున్నారు. ఆ 373 ఎకరాల్లో 17 ఎకరాల లచ్చమ్మ కుంట, 6ఎకరాల బఫర్ జోన్ ఉంది. ఆ చెరువుకు వచ్చే ఫీడర్ ఛానల్స్ అన్నింటినీ.. ఆక్రమణకు పాల్పడిన కంపెనీలు ధ్వంసం చేశాయి. లచ్చమ్మ కుంట నిండితే అక్కడి నుంచి నాన్ చెరువు, మగ్రివాని కుంట, రెడ్డి కుంట, సున్నం చెరువు, చివరకు ఇంజాపూర్ మాసం చెరువు వరకు నీళ్లు వెళ్తాయి. పర్యావరణానికి ఇంత ముప్పు వాటిల్లుతున్నా హైడ్రా ఎందుకు మౌనంగా ఉంది? అధికార పార్టీ నేతల కబ్జాలు హైడ్రాకు కనబడవా..? పేదోడికో న్యాయం, పెద్దోడికి ఒక న్యాయమా?" అని ఆయన ప్రశ్నించారు. చెరువుల్ని కాపాడుతామని చెప్పుకునే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు నాదర్‌గుల్ ఆక్రమణలు ఎందుకు కనిపించడం లేదని నిలదీశారు. తమ భూములు కబ్జా చేస్తున్నారని పేద రైతులు ఫిర్యాదు ఇచ్చినా.. హైడ్రా కళ్లు మూసుకుందని మండిపడ్డారు. నాదర్‌గుల్ భూములు.. ప్రభుత్వ భూములేనని 2005లోనే అప్పటి ఆర్డీవో స్పష్టం చేశారని హరీశ్‌రావు గుర్తుచేశారు. దీన్ని సవాల్ చేస్తూ కొందరు ప్రైవేట్ వ్యక్తులు కోర్టులకు వెళ్లగా.. 2017లో సుప్రీంకోర్టు, 2022లో హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించాయని పేర్కొన్నారు. సాగుభూమినే కాకుండా 80 నుంచి 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గుట్టలను కూడా వదల్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నడిబొడ్డున ఇంత మైనింగ్ జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ భూములు తనవేనని శివరాజ్ బహదూర్ అనే వ్యక్తి నిజాంకాలం నాటి మాటలు చెబుతూ.. 2016లో ఆల్ఫా, ఒమేగా, యునిటెక్ అనే కంపెనీలకు విక్రయించారని హరీశ్‌రావు ఆరోపించారు. ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ఒక వ్యక్తికి 373 ఎకరాలు ఉండే అవకాశం లేదనీ, సెక్షన్ 8, 17 ప్రకారం సీలింగ్ డిక్లరేషన్ ఇవ్వకుండా ఈ భూములను అమ్మే హక్కు ఎవరికీ ఉండదని స్పష్టం చేశారు. ఈ విక్రయాలు చెల్లవని కందుకూరు ఆర్డీవో తేల్చిచెప్పారని, ఆ నిర్ణయాన్నే హైకోర్టు సమర్థించిందని పేర్కొన్నారు. భూభారతిలోనూ భూమి నిషేధిత జాబితాలోనే ఉందని వివరించారు.

### సీఎంకు సవాల్

సీఎం రేవంత్‌రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే హైడ్రాను నాదర్‌గుల్‌కు పంపి కబ్జాదారులను అరెస్ట్ చేయించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. చెరువులను కాపాడుతున్నామని చెప్పే సీఎంకు ఈ కబ్జాలు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. సోమవారం ఉదయానికల్లా హైడ్రా రంగనాథ్ అక్కడకు వెళ్లి చర్యలు తీసుకోకపోతే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ కలిసి నాదర్‌గుల్‌లో ప్రత్యక్ష నిరసనకు దిగుతామని హెచ్చరించారు.

# కాచిగూడ ఎస్సీ హాస్టల్‌కు బాబు జగ్జీవన్‌రామ్ పేరు

**30 కోట్లతో ఆ వసతి గృహాన్ని పునరుద్ధరిస్తాం: అడ్లూరి**

**జయంతి సందర్భంగా మాజీ ఉప ప్రధానికి ఘన నివాళులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 5 :** కాచిగూడ ఎస్సీ హాస్టల్‌ను రూ.30 కోట్ల వ్యయంతో పునరుద్ధరించి.. మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ పేరు పెడతామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బాబు జగ్జీవన్‌రామ్ 119వ జయంతి సందర్భంగా హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఆయన విగ్రహానికి అధికార, విపక్ష నేతలతో పాటు పలు సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, ఎంపీ మల్లు రవి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. అక్కడ నిర్వహించిన సభలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ.. దళిత బిడ్డలు ఉన్నత విద్యావంతులు కావాలన్నది సర్కారు ప్రధాన సంకల్పమని, అందుకే రూ.వంద కోట్లతో హైదరాబాద్‌లో అంబేడ్కర్ నాలెడ్జ్ టవర్‌ను నిర్మిస్తున్నామన్నారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ జగ్జీవన్‌రామ్ చరిత్ర చదవాలని, దళితుల హక్కుల కోసం పోరాడిన తీరును అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ..



దళితులు ఐక్యంగా ఉంటేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. దళిత వర్గాల అభివృద్ధికి ఎనలేని సేవలందించిన జగ్జీవన్‌రామ్‌కు కేంద్రం భారతరత్న ప్రకటించి గౌరవించాలని మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి చేశారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పత్రికల్లో ఇచ్చిన యాడ్‌లో మంత్రి అడ్లూరి ఫొటో పేరు లేకపోవ డం దళితులను అవమానించడమేనన్నారు. దీనిపై అడ్లూరి స్పందిస్తూ.. ఆ యాడ్‌లో జరిగిన పొరపాటుపై సమాచార శాఖ విచారణ జరపాలని ఆదేశించినట్లు తెలిపారు.

# ప్రతిపక్షాల చేతుల్లో మరో పురపాలిక

**బీజేపీ, బీఆర్ఎస్ కూటమికే దక్కిన మున్సిపల్ పీఠం**

**చైర్పర్సన్ బీజేపీ కౌన్సిలర్ అంకం మౌనిక**

**వైస్ చైర్మన్ బీఆర్ఎస్ కౌన్సిలర్ షోహెబ్**

**కాంగ్రెస్‌కు చేజారిన చివరి అవకాశం**

**50 రోజుల ఉత్కంఠకు తెర**





**ఆదిలాబాద్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ ఎన్నికపై నెలకొన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరవీడింది. బీజేపీ, బీఆర్ఎస్ కూటమి మున్సిపల్, పగ్గాలు కైవసం చేసుకుంది. శనివారం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా గందరగోళం, ఉద్రిక పరిస్థితులు నెలకొనగా ఆదివారానికి ఎన్నిక వాయిదా వేశారు. ఆదివారం మధ్యాహ్నం 12.30కు ఖానాపూర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చేతులెత్తే విధానం ద్వారా చైర్పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. చైర్పర్సన్ తొమ్మిదో వార్డు కౌన్సిలర్ అంకం మౌనిక పేరును బీజేపీ ప్రతిపాదించగా, బీఆర్ఎస్ తమ పార్టీ నుండి వైస్ చైర్మన్ పదవికి షోహెబ్ పేరును తెరపైకి తెచ్చింది. ఈ మున్సిపాలిటీలో బీజేపీకి 4, బీఆర్ఎస్కు 4, కాంగ్రెస్కు 3, ఇండిపెండెంట్ఒకరు విజయం సాధించగా, ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ నుంచి ఒకరు, ఇండిపెండెంట్ అభ్యర్థి కాంగ్రెస్లో చేరారు. భానాపూర్ ఎమ్మెల్యే ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఉత్కంఠ పరిణామాల మధ్య ఎన్నిక నిర్వహించగా, బీజేపీ బలపర్చిన అభ్యర్థి అంకం మౌనికకు ఏడు ఓట్ల మ్యాజిక్ ఫిగర్ రావడంతో చైర్పర్సన్గా గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. బీజేపీ మద్దతుతో బీఆర్ఎస్ అభ్యర్థి షోహెబ్ వైస్ చైర్మన్ గా ఏడు ఓట్ల మద్దతుతో విజయం సాధించారు. శనివారం ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అరా చకాలకు పాల్పడిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు భారీ ఎత్తున ఖానాపూర్ తరలివెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీ సులు ముందు జాగ్రత్తగా ఎక్కడికక్కడే అరెస్టు చేశారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను మం చిర్యాలలో, మాజీ మంత్రి జోగురామన్నను ఆదిలాబాద్లో హౌస్ అరెస్టు చేశారు. బీజేపీ కూటమికే మ్యాజిక్ ఫిగర్ మూడు పార్టీలకు సమానమైన ఓట్లు ఉ ండటంతో ఏ పార్టీకి మెజార్టీ దక్కకపోవడం ఉద్రిక్త పరిస్థితులకు తావిచ్చింది. 50 రోజులుగా బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్లను క్యాంపులకు తరలించి, అభ్యర్థులు చేజారనివ్వకుండా ప్రయత్నాలు సాగిం చారు. బీఆర్ఎస్ నుంచి ఒక కౌన్సిలర్ కాంగ్రెస్ గూటికి చేరడంతో ఆ పార్టీకి మూడు సీట్లు మాత్రమే మిగిలాయి. దీంతో బీజేపీ చైర్మన్ పదవిని పట్టు బట్టగా, బీఆర్ఎస్ వైస్ చైర్మన్ పదవిని సాధించేలా ఒప్పందం కుదుర్చు కున్నాయి. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్, బీఆర్ఎస్ అసెంబ్లీ ఇన్చార్జి జాన్సన్ నాయక్ తమ అభ్యర్థులు కాంగ్రెస్ గూటికి మొగ్గుచూపకుండా ఇంతకాలం చేసిన ప్రయత్నాలు కొలిక్కి వచ్చాయి. బీజేపీ, బీఆర్ఎస్ కూటమి విజయం సాధించడంతో విజయోత్సవ సంబరాలు ఖానాపూర్లో మిన్నంటాయి. కాగా ఈ పరిణామాలు అధికార పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుకు షాక్ తినిపించాయి.

### అనైతిక పొత్తులు విడ్డూరం : ఎమ్మెల్యే వెడ్మబొజ్జు

బీజేపీ, బీఆర్ఎస్ ముందునుండి లోపాయికారీ ఒప్పందం చేసుకున్నాయని, వారిమధ్య అనైతిక పొత్తు ప్రజల ముందు బయటపడిందని ఎమ్మెల్యే వెడ్మబొజ్జు అన్నారు. ఆ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు అనైతిక పొత్తు సహించలేక కాంగ్రెస్ వైపు మొగ్గుచూపినప్పటికీ వారిని నిర్బంధించి, ఆ పార్టీ నేతలు బయటకు రానివ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేసి నైతిక విజయం సాధించిందని . ఆ రెండు పార్టీల అక్రమ సంబంధాలు ప్రజల ముందు తేటతెల్లం అయ్యాయని అన్నారు.

# ఆ ఐదుగ్రామాల అప్పజెప్పండి

**భద్రాచలంను ఆనుకొని ఉన్న గ్రామాల విషయమై కేంద్ర మంత్రి అమిత్‌షాకు రాష్ట్ర మంత్రి తుమ్మల లేఖ**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** భద్రాచలానికి ఆనుకొని ఉన్న 5 గ్రామాలను ఏపీ నుంచి వేరుచేసి తెలంగాణలో కలపాలని కేంద్ర మంత్రి అమిత్‌షాకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇప్పుడే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ మేరకు కేంద్ర మంత్రికి ఆదివారం ఆయన ఓ లేఖ రాశారు. ఆ ఐదు గ్రామాల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇదివరకే ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని ఆ లేఖలో పేర్కొన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేసి గిరిజనుల ఇబ్బందులు తొలగించాలని తుమ్మల కోరారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో కలిపిన యాటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామ పంచాయతీలు పరిపాలనపరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను లేఖలో వివరించారు. ఆ ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో 19 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. తెలంగాణలోని రెండు భాగాల మధ్య ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నాయని వివరించారు. మిగిలిన సరిహద్దులు గోదావరి నది, రిజర్వు ఫారెస్టు ప్రాంతాలతో చుట్టుముట్టు ఉన్నట్లు తెలిపారు. దీంతో పరిపాలనపరమైన సమస్య లు ఎదురవుతున్నాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తుమ్మల వివరించారు. ఈ గ్రామ పంచాయతీలకు పోలవరం ముంపు సమస్యతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కానీ పరిపాలన, జీవనోపాధి, ప్రజాసేవల కోసం ఆ గ్రామాల ప్రజలు భద్రాచలంపైనే పూర్తిగా ఆధారపడి ఉన్నా.. ఏపీలో కొనసాగటం వల్ల ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ గ్రామాల్లోని గిరిజనులు తమ ఊళ్లను తెలంగాణలోనే కలపాలని ఎప్పటి నుంచో కోరుతున్నారని వెల్లడించారు. ఇక, ఆ గ్రామాల ప్రజలు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 282 కిమీల దూరం ప్రయాణించాలని ఇందు కు 8 గంటల సమయం పడుతుందని పేర్కొన్నారు. మరోపక్క, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకేంద్రం కేవలం 40 కిమీల దూరంలో ఉన్నదని, గంటలో జిల్లా కేంద్రానికి చేరుకోవచ్చని వివరించారు. ప్రస్తుత సరిహద్దుల కారణంగా వ్యవసాయ ఉ త్పత్తులు, అటవీ ఉత్పత్తులు, అవసరమైన సరుకులు తరలించేటప్పుడు తరుచుగా తనిఖీలు, అడ్డంకులు ఎదురవుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాంతం ఛత్తీస్‌గఢ్- ఒడిసా రాష్ట్రాలకు సమీపంలో ఉండటంతో పోలీసింగ్, శాంతిభద్రతల సమస్యలు కూడా తలెత్తుతున్నాయని తెలిపారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం తెలంగాణలో ఉ న్నదని, ఈ ఆలయానికి సంబంధించిన కొన్ని భూ ములు ప్రస్తుతం పురుషోత్తపట్నం ప్రాంతంలో ఉన్నాయని, దేవాలయ నిర్వహణ సులభంగా ఉండేందుకు ఈ భూభాగాలను తిరిగి తెలంగాణలో కలపటం అత్యవసరమని లేఖలో ప్రస్తావించారు. ఈ భౌగోళిక సమస్య కొనసాగితే భద్రాచలం దేవాలయం అభివృద్ధి ప్రణాళికకు ఆటంకం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాక, ఆ ఐదు గ్రామాలు ఐదో షెడ్యూలులో ఉండటంతో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు గిరిజనులకు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఆ ఐదు గ్రామ పంచాయతీలు, 19 రెవెన్యూ గ్రామాలు తిరిగి తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి కలపాలని కోరుతున్నామని తుమ్మల విజ్ఞప్తి చేశారు.

# పదవుల కోసం పార్టీలు మారను

**కేసీఆర్ నా వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు**

**అలాంటి పార్టీలోకి నేను వెళతానా?**

**సోషల్ మీడియాలో దుష్ప్రచారం: ఈటల**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** పదవుల కోసం తాను పార్టీలు మారే వ్యక్తిని కాదని బీజేపీ ఎంపీ, పార్టీ జాతీయ కార్యవర్గసభ్యుడు ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. 'దివంగత నేత వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు ఏ మంత్రి పదవి కావాలో కోరుకో రాజేంద్రా.. ఇస్తా.. అని పేర్కొంటూ కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఆ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించినా. అదీ నా చిత్తశుద్ధి. కేసీఆర్, నన్ను మెడలు పట్టి బీఆర్ఎస్ నుంచి బర్తరఫ్ చేసి ఐదేళ్లవుతుంది. నా వ్యక్తిత్వ హననానికీ పాల్పడ్డారు. తనకున్న అధికార బలంతో రాత్రికిరాత్రి నా వ్యాపార షెడ్‌లను కూలగొట్టించారు. భూములు లాక్కున్నారు. అలాంటి నాయకుడి పార్టీలోకి తిరిగి వెళతానా?' అని ఈటల ప్రశ్నించారు. ఆదివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని తన నివాసంలో ఈటల మీడియా సమావేశంలో మాట్లాడారు. 'నాతో పాటు రాజగోపాల్‌రెడ్డి, వివేక్, పొంగులేటి, తుమ్మల, జూపల్లి, జితేందర్‌రెడ్డి అంతా కూడా కేసీఆర్ బాధితులే. ఆయన్ను ఓడించేందుకు 2023లో ఒక వేదిక ఏర్పాటు చేసుకోవాలనుకున్నాం. అయితే, ఆ వేదిక, కేసీఆర్‌ను ఎదుర్కొనేందుకు సరిపోదని భావించాం.. అందుకే వారంతా కాంగ్రెస్‌లోకి వెళ్లారు. నేను కూడా వెళ్లాల్సి ఉన్నా వెళ్లలేదు. ఒకవేళ పదవి కోసమే అయితే వారితో పాటు వెళ్తే, ఈపాటికి డిప్యూటీ సీఎం లేదా మంత్రిని అయ్యేవాడిని కదా' అని ఈటల వ్యాఖ్యానించారు. సోషల్ మీడియా వేదికగా తాను బీఆర్ఎసలోకి వెళుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు 'నేను, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ పార్టీ మారుతున్నట్లు కరీంనగర్‌లో పోస్టర్లు వేశారు. పార్టీలు మారడం, దుస్తులు మార్చుకున్నంత తేలిక కాదు. నా గురించి తెలంగాణ సమాజానికి తెలుసు. అయినా, కొంతమంది వెకిలి ప్రయత్నాలు చేస్తున్నారు' అని తీవ్రంగా విమర్శించారు. న్యాయపరంగా తనకున్న భూములు, ఆస్తులపై బీఆర్ఎస్ ప్రభుత్వం చెరబట్టిందని పేర్కొంటూ, దీనిపై మీ అభిప్రాయమేంటో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాస్తానని ఈటల వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విపరీతమైన వ్యతిరేకత వచ్చిందని తెలిపారు.

# సింగరేణి నియామకాల జోలికొస్తే తాట తీస్తాం

**బొగ్గుబాయి పేరిట ఉద్యమిస్తాం: కవిత**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సింగరేణి సంస్థలో డిపెండెంట్ కార్మికుల నియామకాల జోలికి వస్తే ప్రభుత్వం తాట తీస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. కార్మికుల నియామకాలపై విజిలెన్స్, ఏసీబీ విచారణ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం జాగృతి కార్యాలయంలో 'సేవ్ సింగరేణి' పేరిట రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. కార్మికుల నియామకాలపై కాదు మీ ప్రభుత్వ అవినీతిపై విచారణకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. ఉమ్మడి రాష్ట్రంలో సింగరేణి కార్మికులకు జరిగిన నష్టాన్ని కొంత పూడ్చేందుకు గత ప్రభుత్వం కొన్ని సడలింపులతో 20 వేల కార్మికులకు ఉద్యోగాలు ఇచ్చిందని చెప్పారు. గత ప్రభుత్వ పాలసీపై విచారణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం సింగరేణి సమస్యలు పరిష్కరించకపోతే బొగ్గుబాయి పేరిట ఉద్యమిస్తామని కవిత హెచ్చరించారు.

# జలసంధిని తెరవకపోతే జీవితం ఇక నరకమే

తీవ్ర అసహనంతో ట్రంప్ బూతులు
వెంటనే జలసంధిని తెరవకపోతే నరకంలో జీవించాల్సి వస్తుంది
మంగళవారం ఇరాన్‌లో బ్రిడ్జిడే,పవర్ ప్లాంట్ డే.. అన్నీ పేల్చేస్తాం
చమురును స్వాధీనం చేసుకుంటాం
తాజాగా టెహ్రాన్‌లో భారీ దాడి చేశాం
కొందరు ఇరాన్ అధికారుల చర్చలు.. సోమవారం ఒప్పందానికి అవకాశం
ఇరాన్‌లో తిరుగుబాటుదారులకు ఆయుధాలు పంపాం.. కానీ మధ్యలో కుర్దులు తీసేసుకున్నట్టున్నారు: ట్రంప్
మా కొంప ముంచుతున్న యుద్ధం
మాకు రావాల్సిన ఆయుధాలు ఇరాన్‌పై వాడుతున్నారు: జెలెన్‌స్కీ
మంటల్లో గల్ఫ్ దేశాలు!
ఇరాన్ దాడులతో కువైట్ కకావికలం
బహ్రెయిన్, సౌదీ, యూఏఈలోని చమురు, ఇంధన వ్యవస్థలపై దాడులు
మా మౌలిక సదుపాయాలపై దాడులకు ప్రతీకారంగానే: ఐఆర్‌జీసీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** హోర్ముజ్ జలసంధి మూసివేత తదనంతర పరిణామాలు, ఇరాన్ నుంచి వరుసగా ఎదురుదెబ్బల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నియంత్రణ కోల్పోయారు. ఒప్పందానికి రావాలంటూ తాను పెట్టిన గడువు ముగుస్తున్నా ఇరాన్ స్పందించకపోవడంతో సహనం కోల్పోయి బూతులు లంకించుకున్నారు. 'ఆ ఫ..గ్ హోర్ముజ్ జలసంధిని తెరవండి.. యూ బా..ర్డ్స్. లేకపోతే నరకంలో జీవించాల్సి వస్తుంది' అని తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేస్తూ అసభ్య పదజాలంతో ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. ఒప్పందం కోసం ఇరాన్‌కు పెట్టిన గడువు సోమవారంతో ముగుస్తుండడంతో మంగళవారం నుంచి విద్యుత్ కేంద్రాలు, వంతెనలపై దాడులు చేస్తామన్నారు. "మంగళవారం ఇరాన్‌లో పవర్ ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే.. రెండూ ఒకేసారి జరుగుతాయి. ఎన్నడూ లేనంత స్థాయిలో ఇది ఉంటుంది. వెంటనే జలసంధిని తెరవండి. లేకపోతే నరకంలో జీవించాల్సి వస్తుంది. చూస్తూ ఉండండి. అల్లాకు నా స్తోత్రం" అని ట్రంప్ పేర్కొన్నారు. ఇది యుద్ధంలో ఒక కీలక ఘట్టమని చెప్పారు. టెహ్రాన్‌లో తాము చేసిన భారీ దాడిలో చాలా మంది ఇరాన్ సైనికాధికారులు మరణించారని ప్రకటించారు. ఇరాన్ కూల్చేసిన ఎఫ్-15ఈ విమానం రెండో పైలట్‌ను విజయవంతంగా రెస్క్యూ చేశామని, ఆ కల్నల్ ఇప్పుడు సురక్షితంగా ఉన్నారని ట్రంప్ వెల్లడించారు. తమ సైనికుడి కోసం అమెరికా చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైన ఆపరేషన్ చేపట్టామని చెప్పారు.

ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన ఆయుధాలతో కూడిన పదుల సంఖ్యలో విమానాలు, హెలికాప్టర్లను పంపించామన్నారు. ఒక పైలట్‌ను త్వరగానే గుర్తించి రక్షించామని.. రెండో పైలట్‌కు ప్రమాదం జరగకూడదనే ఉద్దేశంతో ఆ వివరాలను ముందుగా ప్రకటించలేదని తెలిపారు. ఇరాన్‌లోని ప్రమాదకర పర్వత ప్రాంతాల్లో రెండో పైలట్ చిక్కుకుపోయారని.. ఆయన లొకేషన్‌ను నిరంతరం పర్యవేక్షిస్తూ వచ్చామని వివరించారు. గంట గంటకూ పెద్ద సంఖ్యలో శత్రువులు ఆయనకు దగ్గరగా వచ్చారని, ఈ క్రమంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి రక్షించామని తెలిపారు. పైలట్ తీవ్రంగా గాయపడ్డారని, అయినా చాలా ధైర్యంగా ఉన్నారని పేర్కొన్నారు. భారీ ఆపరేషన్‌తో శత్రువుల భూభాగం నుంచి ఇద్దరు సైనికులను వేర్వేరుగా రక్షించడం అమెరికా మిలిటరీ చరిత్రలో ఇదే తొలిసారి అని చెప్పారు. పగటి సమయంలో శత్రువుల గగనతలంలో ఏడు గంటల పాటు ఉండటం, ఒక్క అమెరికన్ కూడా మృతిచెందకుండా విజయవంతంగా ఇద్దరు పైలట్లను రక్షించడం తమ మిలిటరీ నైపుణ్యానికి, ధైర్యానికి ఉదాహరణ అని పేర్కొన్నారు. కొందరు ఇరాన్ అధికారులు ప్రస్తుతం చర్చలు జరుపుతున్నారని.. సోమవారం ఒప్పందం కుదరడానికి ఒక మంచి అవకాశం ఉందని ట్రంప్ ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఫోన్ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇరాన్ ఒప్పందానికి రాకపోతే ఆ దేశంలో అన్నింటినీ నాశనం చేసి, చమురును స్వాధీనం చేసుకుంటామని వ్యాఖ్యానించారు. ఇరాన్‌లో మొత్తం వంతెనలు, విద్యుత్ ప్లాంట్లు కూలిపోతాయన్నారు. ఇక ఈ ఏడాది మొదట్లో ఇరాన్‌లో ఆందోళనకారులకు ఇరాక్‌లోని కుర్దుల ద్వారా చాలా ఆయుధాలు పంపామని, కానీ అవి వారికి చేరలేదని చెప్పారు. కుర్దులే ఆ ఆయుధాలను తీసేసుకుని ఉంటారని వ్యాఖ్యానించారు. ఇక యాక్సియోస్ ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. ఇటీవలి చర్చల సమయంలో ప్రత్యక్ష భేటీ కోసం ఇరాన్ అదనంగా ఐదు రోజులు సమయం అడిగిందని.. వారు చర్చల విషయంలో సీరియస్‌గా లేరని తనకు అనిపించడంతో 'బీ1' వంతెనపై దాడి చేశామని చెప్పారు.

# తృణమూల్ పతనం ఖాయం

## మే 4 తర్వాత లెక్కలన్నీ తేలుస్తాం: మోదీ



**కోల్‌కతా, ఏప్రిల్ 5:** పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఆటలు ఇక సాగవని, ఆ పార్టీకి కౌంట్‌డౌన్ మొదలైందని ప్రధాని మోదీ అన్నారు. మే 4న వెలువడే ఎన్నికల ఫలితాల తర్వాత టీఎంసీ చేసిన ప్రతి పాపానికి లెక్క తేలుస్తామని హెచ్చరించారు. కూచ్ బెహార్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ఆయన టీఎంసీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా సభకు తరలివచ్చిన అశేష జనాన్ని చూసి ముగ్ధులైన ప్రధాని, "మీ ఉత్సాహం చూస్తుంటే టీఎంసీ పని అయిపోయిందని అర్థమవుతోంది" అని అన్నారు. ఈ ఎన్నికలతో బెంగాల్ నుంచి భయాన్ని తరిమికొట్టి, బీజేపీ విజయంతో ప్రజల్లో కొత్త విశ్వాసాన్ని నింపుతామని హామీ ఇచ్చారు. "ఎన్నికల రోజున టీఎంసీ గూండాలు మిమ్మల్ని ఎంత భయపెట్టినా భయపడకండి.. మే 4 తర్వాత ఎంతటి పెద్ద గూండా అయినా సరే, చట్టం తన పని తాను చేస్తుంది. న్యాయం కచ్చితంగా జరుగుతుంది" అని భరోసా ఇచ్చారు. ఒకవైపు టీఎంసీ అవినీతి, చొరబాటుదారుల భయం ఉంటే, మరో వైపు అభివృద్ధిని పరుగులు పెట్టించే బీజేపీ నమ్మకం ఉందని మోదీ పేర్కొన్నారు. మాల్దాలో న్యాయాధికారులను గంటల తరబడి ముట్టడించిన ఘటనను ప్రధాని తీవ్రంగా ఖండించారు. దీన్ని టీఎంసీ ప్రభుత్వ "మహా జంగిల్ రాజ్"గా అభివర్ణించారు. "రాష్ట్రంలో న్యాయమూర్తులకే రక్షణ లేనప్పుడు, సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? మమతా బెనర్జీ ప్రభుత్వం శాంతిభద్రతలకు అంత్యక్రియలు నిర్వహిస్తోంది" అని మోదీ విమర్శించారు. రాజ్యాంగ సంస్థలను టీఎంసీ గౌరవించడం లేదని, బెంగాల్ గడ్డపై ప్రజాస్వామ్యం ప్రతిరోజూ రక్తసిక్తమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# అకాల వర్షం.. ఈదురుగాలుల బీభత్సం



రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పంట నష్టం
నేలకొరిగిన వరి, మొక్కజొన్న
నిజామాబాద్ జిల్లాలో వెయ్యి ఎకరాల్లో వరి పంటకు నష్టమని అంచనా

**నిజామాబాద్, ఏప్రిల్ 5 :** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అకాల వర్షం బీభత్సం సృష్టించింది. రాజన్నసిరిసిల్ల, కుమరం భీం ఆసిఫాబాద్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో శనివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో వడగండ్ల వాన కురిసింది. ఈ ప్రభావంతో ఆయా జిల్లాల్లోని పలు గ్రామాల్లో పంటనష్టం సంభవించింది. ముఖ్యంగా వరి, మొక్కజొన్న పైరు నేలకొరిగింది. ఈదురుగాలుల దెబ్బకు కొన్ని చోట్ల వృక్షాలు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. ఇంటి పైకప్పులు ఎగిరిపోయాయి. విద్యుత్ తీగలు తెగి పడి పశువులు మరణించాయి. పిడుగుపాటు వల్ల గోడలు కూలాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, కోనరావుపేట మండలాల్లో శనివారం అర్ధరాత్రి ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షం కురిసింది. దీంతో పలు గ్రామాల్లో వృక్షాలు నేలకూలగా విద్యుత్ తీగలు తెగిపోయాయి. ఇళ్లపై రేకులు ఎగిరిపోయాయి. వీర్నపల్లిలో ఓ గోడ కూలి ఇంటి పక్కన నిలిపి ఉంచిన ఆటో, కారుపై శిథిలాలు పడ్డాయి. వేములవాడలో పిడుగుపాటు వల్ల ఉల్లెందుల రఘుపతి అనే రైతుకు చెందిన రెండు పాడి గేదెలు మృతిచెందాయి. కోనరావుపేట మండలం మరిమడ్లలో ఆదివారం తెల్లవారుజామున కురిసిన వడగండ్ల వాన దెబ్బకు సుమారు 90 శాతం వరి పంట నేలరాలింది. జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో బెజ్జూరు మండలంలోని అందులగూడ, కుంటలమానేపల్లి, ఊట్పల్లి గ్రామాల్లో పలు ఇళ్ల పైకప్పులు, రేకులు ఎగిరిపోయాయి. పోతేపల్లికి చెందిన డోకే సంజీవ్ అనే వ్యక్తి పిడుగుపాటుకు అస్వస్థతకు గురయ్యాడు.

# 'పునర్విభజన'తో దక్షిణాదికి లాభమే

రేవంత్ ఆరోపణల్లో వాస్తవం లేదు.. అబద్ధాల పునాదులపై ఆయన పాలన
5 రాష్ట్రాల ఎన్నికల్లో లబ్ధి కోసమే డ్రామా.. కాంగ్రెస్‌కు పరాజయం తప్పదు: బండి సంజయ్



**కరీంనగర్, ఏప్రిల్ 5 :** నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు లాభమే తప్ప, నష్టం ఉండబోదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదివారం ఆయన కరీంనగర్‌లో 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పునర్విభజనలో భాగంగా 50 శాతం సీట్లను పెంచితే దక్షిణాదికి తీవ్రనష్టం జరుగుతుందంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి, జాతీయవాదం మచ్చుకైనా కనిపించడం లేదని, రేవంత్‌రెడ్డి వాఖ్యలను దేశభక్తి ఉన్న జాతీయవాదులెవరూ జీర్ణించుకోలేరని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి అబద్ధాల పునాదులపైన పాలన చేస్తున్నారని, ఆరు గ్యారంటీల అమలుపై ప్రజల దృష్టి మళ్లించేందుకు రోజుకో కొత్త అంశాన్ని తెరమీదకు తెస్తూ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఆయన తన రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం ఉత్తరాదికి లాభం, దక్షిణాదికి నష్టమని మాట్లాడుతూ దేశాన్ని ముక్కలు చేయాలని కుట్రల చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రాంతీయ విభేదాలు సృష్టించి ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కొత్త డ్రామాలాడుతున్నారని, ఇంకెన్నాళ్లు ప్రాంతీయ అసమానతల పేరు చెప్పి చలికాచుకుంటారని విమర్శించారు. తమిళనాడులో ప్రజలు కాంగ్రెస్‌ను ఎన్నడో మరిచిపోయారని, కేరళంలో కాంగ్రెస్ కూటమికి ఘోర పరాజయం తప్పదని, పుదుచ్చేరిలోనూ అదే పరిస్థితి ఉందని చెప్పారు. బెంగాల్, అసోం రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు వచ్చే పరిస్థితి లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మహిళలంటే ద్వేషమని, అందుకే 33శాతం రిజర్వేషన్లు అమలు చేయలేదని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఎన్డీయే ప్రభుత్వం మహిళా రిజర్వేషన్లు అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు.

# హోర్ముజ్ ఏమోకానీ నరకానికి నడిపిస్తాం

## ట్రంప్ హెచ్చరికలు మతితప్పిన మూర్ఖపు వ్యాఖ్యలు: ఇరాన్

**దుబాయ్/న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** ఒప్పందానికి వచ్చి, హోర్ముజ్ జలసంధిని తెరవకపోతే ఇరాన్‌ను నాశనం చేస్తానన్న ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ ఘాటుగా స్పందించింది. హోర్ముజ్ జలసంధిని కాదని.. శత్రువుల కోసం నరకానికి గేట్లు తెరుస్తామని హెచ్చరించింది. ట్రంప్ హెచ్చరికలు పూర్తిగా నిస్సహాయ, మతితప్పిన మూర్ఖపు వ్యాఖ్యలని మండిపడింది. ఈ మేరకు ఇరాన్ అత్యున్నత రక్షణ విభాగం 'ఖాతమ్ అల్ అన్బియా కేంద్ర ప్రధాన కార్యాలయం' ప్రతినిధి ఇబ్రహీం జోల్ఫఘారి మాట్లాడుతున్న దృశ్యాలను ఇరాన్ వార్తా సంస్థలు ప్రసారం చేశాయి. అమెరికా పైలట్‌ను రెస్క్యూ చేయడానికి చేపట్టిన ఆపరేషన్ పూర్తిగా ఫెయిలైందని జోల్ఫఘారి పేర్కొన్నారు. తమ రెండో పైలట్‌ను కూడా విజయవంతంగా రక్షించామన్న ట్రంప్ ప్రకటనను ఖండించారు. అమెరికా పైలట్‌ను పట్టుకున్నారా, ఇంకా గాలిస్తున్నారా అన్న వివరాలు మాత్రం వెల్లడించలేదు. అయితే రెస్క్యూ ఆపరేషన్ కోసం వచ్చిన అమెరికా బలగాలపై తీవ్రస్థాయిలో దాడులు చేశామని తెలిపారు. ఇస్ఫహాన్ దక్షిణ ప్రాంతంలో వినియోగంలో లేని ఒక విమానాశ్రయం వేదికగా అమెరికా రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిందని, దాన్ని పూర్తిగా అడ్డుకున్నామని వెల్లడించారు. అమెరికాకు చెందిన రెండు సీ-130 మిలిటరీ రవాణా విమానాలు, రెండు బ్లాక్ హాక్ హెలికాప్టర్లను కూల్చివేశామని తెలిపారు. ట్రంప్ వ్యాఖ్యలన్నీ డొల్ల మాటలని, దృష్టి మళ్లించే ప్రయత్నాలని చెప్పారు. ఎడారి ప్రాంతంలో దట్టంగా వెలువడుతున్న పొగలు, విమాన శకలాలకు సంబంధించిన వీడియోలను ఇరాన్ వార్తా సంస్థలు ప్రసారం చేశాయి. పరస్పర దాడుల్లో ఐదుగురు ఇరాన్ వాసులు మరణించారని తెలిపాయి. ఇక ఇస్ఫహాన్ ప్రావిన్స్‌లో మరో రెండు అమెరికన్ ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లను, ఇజ్రాయెల్‌కు చెందిన పలు హెర్మెస్ 900 డ్రోన్లను కూడా కూల్చివేసినట్టు ఐఆర్‌జీసీ వెల్లడించింది.

### అమెరికా, ఇజ్రాయెల్‌లకు సర్‌ప్రైజ్ ఇస్తాం

అమెరికా, ఇజ్రాయెల్‌ల కోసం పెద్ద సర్‌ప్రైజ్ సిద్ధంగా ఉందని ఇరాన్ కీలక భద్రతాధికారిని ఉటంకిస్తూ ఫార్స్ న్యూస్ కథనం ప్రసారం చేసింది. తమ యుద్ధం ప్రణాళిక ప్రకారం కొనసాగుతోందని, అమెరికా లక్ష్యాలు మాత్రం తప్పుగా ఉన్నాయని ఆ అధికారి పేర్కొన్నారు. ఇరాన్‌లో వంతెనలు పేల్చేస్తామన్న ట్రంప్ వ్యాఖ్యలు హాస్యాస్పదమని, అమెరికా సైనిక చర్యలు విఫలమవడంచేతోనే అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఈ అసమాన యుద్ధంలో శత్రువును ఎలా అలసటకు గురిచేయాలో తమకు బాగా తెలుసని చెప్పారు. కాగా టెహ్రాన్‌పై అమెరికా చేసిన వైమానిక దాడిలో ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ కమాండర్ జనరల్ మసౌద్ జారే మృతిచెందినట్టు మెహెర్ వార్తా సంస్థ వెల్లడించింది.

### ఇజ్రాయెల్‌లో డ్రోన్ ఫ్యాక్టరీ ధ్వంసం

ఆదివారం ఇజ్రాయెల్‌పైకి పెద్ద సంఖ్యలో క్షిపణులు, డ్రోన్లతో ఇరాన్ విరుచుకుపడింది. పెటా టిక్వా ప్రాంతంలో ఏరో సోల్ ఏవియేషన్ సంస్థకు చెందిన డ్రోన్ తయారీ ఫ్యాక్టరీ ధ్వంసమైంది. పునరుద్ధరించేందుకు వీల్లేనంత స్థాయిలో ఫ్యాక్టరీ దెబ్బతిన్నదని ఆ సంస్థ అధికారులను ఉటంకిస్తూ వైనెట్ న్యూస్ వార్తా సంస్థ కథనం ప్రసారం చేసింది. ఇజ్రాయెల్ మిలిటరీకి, రక్షణ రంగ పరిశ్రమలకు అవసరమైన డ్రోన్లు, బాంబుల తయారీకి అవసరమైన విడిభాగాలు, పైలట్ హెల్మెట్లు, ఇతర ఉత్పత్తులను ఏరోసోల్ సంస్థ సరఫరా చేస్తుందని వెల్లడించింది. ఆదివారం రాత్రి జరిగిన ఇరాన్ క్షిపణి దాడిలో ఇజ్రాయెల్‌లోని హైఫాలో పలు భవనాలు దెబ్బతిన్నాయి. దుబాయ్‌లోని జబెల్ అలీ పోర్టుకు సమీపంలో ఇజ్రాయెల్‌కు చెందిన నౌకపై ఇరాన్ క్షిపణి దాడి చేసినట్టు ఐఆర్‌జీసీ వెల్లడించింది. దీంతో నౌకలో మంటలు అంటుకున్నాయి. ప్రాణనష్టం వివరాలు తెలియలేదు. కువైట్‌కు



చెందిన బుబియాన్ దీవిలో అమెరికా స్థావరంపై డ్రోన్ దాడులు జరిగాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి.

### ట్రంప్ అమెరికాను నరకంగా మార్చారు: గలీబఫ్

ట్రంప్ నిర్లక్ష్యపు చర్యలు అమెరికాను ఆ దేశ ప్రజలకు సజీవ నరకంగా మార్చేస్తున్నాయని ఇరాన్ పార్లమెంటు స్పీకర్ గలీబఫ్ విమర్శించారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఆదేశాలను అమలు చేస్తూ ట్రంప్ మొత్తం పశ్చిమాసియా తగలబడటానికి కారణమవుతున్నారని మండిపడ్డారు. యుద్ధ నేరాలకు పాల్పడి పొందగలిగేది ఏమీ లేదని, తప్పు చేయవద్దని సూచించారు. ఇరాన్ ప్రజల హక్కులను గౌరవిస్తూ ఈ ప్రమాదకర యుద్ధాన్ని ముగించడమే ప్రస్తుతమున్న పరిష్కారమని స్పష్టం చేశారు. కాగా, యుద్ధంలో ఇరాన్‌కు జరిగిన నష్టానికి శత్రుదేశాలు పరిహారం చెల్లించాల్సిందేనని, ఆ తర్వాతే హోర్ముజ్ జలసంధిని తెరుస్తామని ఇరాన్ అధ్యక్ష కార్యాలయం పేర్కొంది.

### మంటల్లో గల్ఫ్ దేశాలు!

ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు మంటల్లో చిక్కుకున్నాయి. తమ దేశంలోని పెట్రోకెమికల్ పరిశ్రమలపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా గల్ఫ్ దేశాల్లోని చమురు, ఇంధన వ్యవస్థలు, ఇతర మౌలిక సదుపాయాలపైనా ఇరాన్ ఆదివారం క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. దీనితో సుమారు ఎనిమిది పెట్రోకెమికల్ కంపెనీల ప్లాంట్లలో మంటలు చెలరేగాయి. బహ్రెయిన్‌లోని గల్ఫ్ పెట్రోకెమికల్ ఇండస్ట్రీస్ కంపెనీపై, ఆ దేశ ప్రభుత్వానికి చెందిన బహ్రెయిన్ పెట్రోలియం కంపెనీ (బప్కో)పై డ్రోన్ దాడులతో భారీగా మంటలు చెలరేగాయి. బప్కో ప్లాంటులో భారీ ఇంధన ట్యాంకుకు నిప్పు అంటుకుంది. యూఏఈలో భాగమైన అబుధాబిలోని బొరూగ్ పెట్రోకెమికల్ ప్లాంట్‌లో పలుచోట్ల మంటలు చెలరేగాయి. దీనితో ప్లాంటును తాత్కాలికంగా మూసివేశారు. యూఏఈలోని ఖోర్ ఫక్కన్ పోర్టుపై డ్రోన్ దాడి జరిగింది. ఒక నౌకలో మంటలు చెలరేగాయని, ప్రాణనష్టమేమీ జరగలేదని అధికారులు వెల్లడించారు. సౌదీ అరేబియా దక్షిణ ప్రాంతంలోని చమురు క్షేత్రాలపైకి ఇరాన్ క్షిపణులు దూసుకువచ్చాయి. వాటిని మధ్యలోనే అడ్డుకున్నామని సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఇరాన్‌లోని భారీ వంతెన కూల్చివేత, టెహ్రాన్ శివార్లలోని పెట్రోకెమికల్ సంస్థలపై అమెరికా, ఇజ్రాయెల్‌ల దాడులకు ప్రతీకారంగానే ఆదివారం గల్ఫ్ దేశాల్లోని ఇంధన వ్యవస్థలు, మౌలిక సదుపాయాలపై దాడులు చేపట్టామని ఐఆర్‌జీసీ ప్రకటించింది. ఇరాన్‌లో పౌర మౌలిక సదుపాయాలపై మళ్లీ దాడులుగానీ జరిగితే.. ఈసారి గల్ఫ్ దేశాలపై మరింత ఉధృతంగా, దారుణమైన దాడులు చేస్తామని హెచ్చరించింది. ఇజ్రాయెల్‌లోని డిమోనాలోని పెట్రోకెమికల్ కంపెనీలపై దాడులు చేసినట్టు వెల్లడించింది.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# విద్యార్థులు మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ బాధ్య తయుతంగా మెలగాలి

**ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్ అప్పీల్**




**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** మహా త్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతీ య సేవా పథకం యూనివర్సిటీ కా లేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సె స్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ బిజి నెస్ మేనేజ్మెంట్ సంయుక్త ఆధ్వ ర్యంలో ఆదివారం మహనీయుల జయంతి కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జ యంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచా ర్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ వి ద్యార్థులను ఉద్దేశించి మాట్లాడు తూ విద్యార్థులు మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారి అడు గు జాడల్లో నడుస్తూ బాధ్యతయుతం గా మెలగాలని సూచించారు. వ్యక్తులు వ్యక్తిగతంగా తాము అభి వృద్ధి చేసుకున్నప్పుడే సమాజం అ భివృద్ధి సాధిస్తుందన్నారు. బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల ఆశాదీపం విశిష్టమైన పార్లమెంటే రియను, మహా మేధావి, వెయ్యి మందిలో ఉన్న తన ప్రత్యేకతను నిరూపించుకున్న వ్యక్తిగా కొనియా డారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ రిజిస్ట్రా ర్ ఆచార్య అంజిరెడ్డి మాట్లాడు తూ బాబు జగ్జీవన్ రామ్ దేశం ఆ హార సంక్షోభం ఎదుర్కొంటున్నప్పు డు వ్యవసాయ శాఖ మంత్రిగా హ రిత విప్లవం లాంటి సంస్కరణలు తీసుకొచ్చిన క్రాంతిదర్శి. అంటరా నితనం అవమానాలను లెక్కచే యకుండా దేశ ఉప ప్రధానిగా ఎది గిన మహోన్నత నాయకుడిగా కొ నియాడారు. ఈ కార్యక్రమానికి జా తీయ సేవా పథకం విశ్వవిద్యా ల య సమన్వయకర్త డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి సభ అధ్యక్షత వహించారు. అలాగే ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ సా గర్ విచ్చేశారు. ఈ కార్యక్రమానికి జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆ ఫీసర్ డాక్టర్ మహమ్మద్ షరీఫ్, డాక్టర్ మ్యాథరి ఆనంద్, డాక్టర్ క ట్ట కిరణ్మయి, సబవత్ రమేష్ నా యక్, అనిల్ కుమార్ మరియు వి ద్యార్థులు పాల్గొని డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరించు కున్నారు.

# తుంగతుర్తిలో ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



**ప్రజా దీవెన, తుంగతుర్తి :** సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ భారతదేశంలో అత్యధిక సార్లు పార్లమెంటుకు ఎన్నికైన ఏకైక వ్యక్తి బాబు జగ్జీవన్ రావు అని ఆయన చిన్నతనం నుండే కుల వివక్షత పై ఎన్నో పోరాటాలు చేశారని దళితుల హక్కుల కోసం ఎనలేని కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఆయన ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రాములు గౌడ్ ,తడకమళ్ళ రవికుమార్ , గోపగాని రమేష్, బొజ్జ సాయికిరణ్, బొంకురి మల్లేష్, నల్లబిల్లి వెంకటేష్, బొంకూరి మధు, తడకమళ్ళ నరేష్,తడకమళ్ళ అనిల్, తడకమళ్ళ మధు, బొంకూరి సాయి, కడియం గోపి, గడ్డం నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# డా. బాబు జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ఇవ్వాలి



**నకిరేకల్ ఏప్రిల్ 5.** భారత ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు, ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన రాజకీయ దురంధరుడు, సుదీర్ఘకాలం పార్లమెంట్లో సభ్యుడిగా దేశ ప్రజలకు విశేషమైన సేవలు అందించిన యోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారికి భారతరత్నం కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేయడం జరిగింది. నకిరేకల్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డా బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి వంగూరి ప్రసాద్ మాదిగ, నకిరేకల్ మండల ఉపాధ్యక్షులు చిట్టిపాక అంజయ్య మాదిగ, మండల నాయకులు నకిరేకంటి వెంకటారత్నం మాదిగ, చిట్టిపాక విజయేందర్ మాదిగ, అలయిపాక శ్రవణ్ మాదిగ, ఏర్పుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వానికి కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

**నల్లగొండ నగర మేయర్ బుర్రి చై తన్య శ్రీనివాస్ రెడ్డి**





**ప్రజా దీవెన, నల్లగొండ:** సామాజిక సమానత్వానికి కృషిచేసిన మహా నీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రా మ్ అని నల్గొండ మేయర్ బుర్రి చై తన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్ట ర్ బాబు జగ్జీవన్ రా మ్ 119 వ జ యంతిని పురస్కరించుకొని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎ న్జీ కళాశాల ఎదురుగా నిర్వహించి న సమావేశంలో ఆమె మాట్లాడా రు. భారత దేశంలో అణగారిన వర్గాల ఆశాకిరణం బాబు జగ్జీవన్ రామ్ అని, చిన్న వయ-సులోనే స్వాతం త్ర సమరంలో పాల్గొని భారత దేశ స్వాతంత్రానికి కృషి చేశారని, దేశ నిర్మాణంలో ప్రముఖ పాత్రపోషిం చారని, కార్మిక, రక్షణ, వ్యవసాయ శాఖ మంత్రిగా ఎన్నో విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి అని అన్నా రు. బాబు జగ్జీవన్ రామ్ జీవితం దేశా నికి గొప్ప సందే శమని, ఆయన ఆ శయాలు ఆదర్శంగా తీడుకొని స మసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్క రు కృషి చేయాలని, వారి ఆశయా లకు ఆచరణలో పెట్టేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లా డుతూ మహనీయుల ఆశయాల ను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నా రు .22 ఏళ్లకే స్వతంత్ర ఉద్యమం లో పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎనలేని కృషి చేశార న్నారు. కార్మిక చట్టాలను తీసుకు రావడమే కాకుండా, ఇండో - పాక్ యుద్ధంలో చతుతను చాటారని తెలిపారు. చదువు కుటుంబానికి, సమాజా నికి ఏ విధంగా ఉపయోగపడు తుందో విద్యార్థులు ఆలోచించాల న్నారు. ఉన్నత చదువు లు చదవా లని, సమాజాన్ని ఎలా ముం దుకు తీసుకువె ళ్లాదో ఆలోచించాలని, ప్ర భుత్వం పేదప్రజల సంక్షే మానికి అ నేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, హాస్టళ్లలో అవసరమై న అన్ని సౌకర్యాలు క ల్పిస్తున్న దని, వాటిని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. మారుతున్న సాంకేతిక పరిస్థితుల కు అనుగుణం గా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ని ఉ ప యోగించు కోవాలని, సాంకేతికతను అందిపుచ్చుకోవా లని చెప్పా రు. డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, రె వెన్యూ ఆధనపు కలెక్టర్ జె.శ్రీని వా స్, విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభా కర్, దళిత సంఘాల నాయకులు వున్నకైలాస్ నేత, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, మార్పాక నరేందర్, పెరి కా షణ్ముఖ కుమార్, పాలడుగు నాగరాజు, కవితా రాణి, గోలి ఏ డుకొండలు, పెరిక స్వాతి, శ్రీని వా సరావు, కత్తుల షణ్ముఖ కుమార్, జగన్ కుమార్ ,బుర్ర సుధాకర్ కత్తు ల సంజీవయ్య, అవుట రవీందర్, చక్కిలం రామరాజు, పెరిక శెట్టి, దు ప్పల లక్ష్మీనారాయణ, ఆదిరెడ్డి, ధ నలక్ష్మి ,సైదులు, కాటం శివ త ది తరులు మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అ దనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి,జిల్లా అధికారులు, సంఘాల నాయకు లు పాల్గొన్నారు. అంతకు ముందు మర్రిగూడ బైపాస్ వద్ద డాక్టర్ బా బు జగ్జీవన్ రామ్ విగ్రహానికి అధి కారులు, ప్రజాప్రతినిధులు, సం ఘాల నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించా రు. అలాగే ఎన్ జి కళాశాల వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్ర హా నికి పూలమాలవేసి నివాళులు అ ర్పించారు.





# రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలి

**నల్లగొండ కలెక్టర్ అప్పీల్**



**ప్రజా దీవెన, నల్లగొండ:** రబీలో ప్ర భుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు నాణ్యత ప్ర మాణాలతో కూడిన ధాన్యాన్ని కొ నుగోలు కేంద్రాలకు తీసు కురావా లని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కో రారు. ఆదివారం ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం ఆ ధ్వ ర్యంలో నల్గొండ సమీపంలోని ఆ ర్జల బావి వద్ద ఏర్పాటుచేసిన ధా న్యం కొనుగోలు కేంద్రాన్ని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రె డ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతిని ధులతో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖ ర్ మాట్లాడుతూ రైతులు ధాన్యా న్ని తూర్పార బట్టి తాలు,తరుగు, చెత్త వంటివి లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీ సుకువచ్చినట్లయితే రాష్ట్ర ప్రభు త్వం గ్రేడ్" ఏ" ధాన్యా నికి ప్రకటిం చిన 2389 రూపాయ లు, కామన్ వెరైటీకి 2369 రూపా యల మద్దతు ధరను పొందవచ్చ ని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తూర్పురబట్టే యంత్రాలను సిద్ధం గా ఉంచినట్లు ఆయన వెల్లడిం చా రు.ఈ రబీలో జిల్లాలో401ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చే సేందుకు జిల్లా యంత్రాంగం చర్య లు చేపట్టిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపించేం దుకు 124 రైస్ మిల్లు లను అను సంధానం చేయగా, కొనుగోలు కేం ద్రాలలో అవసరమైన తేమ కొలిచే యంత్రాలు, తూర్పార బట్టే యం త్రాలు, టార్పాలిన్లు,గన్ని బ్యాగు లు అన్ని సిద్ధంగా ఉంచడం జరిగిం దని, అంతేకాక సెంటర్ ఇ న్చార్జిల కు ఇదివరకె ధాన్యం కొనుగోలుపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధా న్యాన్ని సీనియార్టీ ప్రకారం సీరియ ల్ నెంబర్ ప్రకారం కొనుగోలు చేస్తా రని ఆయన వెల్లడించారు. ఈ నెల 2 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రా మసభల సందర్భంగా చిట్యాల మండలం, ఉరుమడ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రె డ్డి ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. రబీలో రైతులు పండించి న ధా న్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లే కుండా కొనాలని, ఇందుకు పూర్తి సహకారం అందించాలని రైస్ మిల్ల ర్లతో ఇది వరకే విజ్ఞప్తి చేయడం జ రిగిందని, అనవసరంగా రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన రైస్ మిల్లర్లతో కోరారు. నల్గొండ మే య ర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచా ర్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, పౌ రసరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గు మ్మల మోహన్ రెడ్డి , పిఎసిఎస్ చై ర్మన్ నాగరత్నం రాజు, మాజీ జెడ్పి టిసి లక్ష్మయ్య, తహసిల్దార్ పరు శు రాం తదితరులు ఉన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**ప్రజా దీవెన ,కోదాడ:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారునిర్వహించారుమ ఈ సందర్భంగా జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి కోదాడ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి మున్సిపల్ పాలకవర్గంతో కలసిపూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా భారత దేశ ఉప ప్రధానిగా జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించారు. దేశంలో నిరుపేదలకు వారి అభివృద్ధికి అనేక సమక్షేమ కార్యక్రమాలను చేపట్టి అమలు చేశారని గుర్తు చేశారు జగ్జీవన్ రామ్ ఆశయాలను నేటి య-ువత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో చీమ నరేష్ వంగూరు గోపి ,కర్రి సుబ్బారావు, జిల్లేపల్లి నాగేశ్వరరావు, తోట జ్యోతి శ్రీనివాస్, నెమ్మది దేవమణి, సైదబాబు కొల్లు శత్రుజ్ఞ, మహిళా వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.




Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA

# డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ సేవలు చిరకాలం చరిత్రలో నిలిచిపోతాయి

**అట్టడుగు, అణగారిన వర్గాల వారికి ఎంతో సేవ చేశారు.**

**దేశానికి ఉపయోగపడే అనేక చట్టాలు తీసుకొచ్చారు.**

**జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు**



డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ సేవలు చిరకాలం చరిత్రలో నిలిచిపోతాయని జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు. ఆదివారం డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ 119 జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండు వద్ద ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవాలకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బస్టాండ్ కూడలిలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి సభా వేదికపై ఏర్పాటుచేసిన ఫోటోకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్మన్, అడిషనల్ ఎస్పీ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని బాబు జగ్జీవన్ రామ్ విద్య అభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, వివక్షత నుండి పోరాట ప్రతిమ మొదలు పెట్టారని, మదన మోహన మాలవ్య బెనారస్ యూనివర్సిటీలో ఇంటర్మీడియట్, బెంగాల్లో డిగ్రీ చదివారని మొదట స్వాతంత్ర ఉద్యమం బెంగాల్ నుండి ప్రారంభమైనదని, బాబు జగ్జీవన్ రామ్ బెంగాల్ లో చదువుకోవడం వలన అక్కడి ఉద్యమాలలో దళితులను, అన్నగారిన ఆట్టడుగు వర్గాల వారిని ఏకం చేసి అనేక ఉద్యమాలలో పాల్గొని వారి సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేశారని, 30 సంవత్సరాలు కేంద్ర క్యాబినెట్లో అనేక కీలకమైన పదవులు కార్మిక, వ్యవసాయ, రైల్వే, రక్షణ శాఖలు అనుభవించి ఆ పదవులకు వన్నె తీసుకొచ్చారని కార్మికుల కోసం అనేక చట్టాలు తీసుకువచ్చి ప్రజలకు మేలు చేశారని, ఇండోపాక్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ అట్టి యుద్ధాన్ని పటిష్టంగా ఎదుర్కొన్నారని, సమాజంలో అట్టడుగు బలహీన వర్గాల వ్యత్యాసం ఉండకూడదని, సమ సమాజ స్థాపన జరగాలని, అన్యాయాన్ని ధైర్యంగా ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపారని వారి యొక్క ఆశయాలను, స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అయన అన్నారు. మున్సిపల్ చైర్మన్ మోరిశెట్టి నివేదిత మాట్లాడుతూ మొదటిసారి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తున్నానని జగ్జీవన్ రామ్ చాలా గొప్ప వ్యక్తి అని, సుదీర్ఘకాలం బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని, దళితుల హక్కుల కొరకు అనేక పోరాటాలు చేశారని, సుదీర్ఘకాలం మంత్రి పదవిలో పనిచేసి కార్మికుల కోసం అనేక చట్టాలు తీసుకువచ్చారని అన్నారు. అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ మహనీయులని, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని 50 సంవత్సరాలు ప్రజాజీవితంలో ఉండి స్వప్రయోజనాల కోసం పదవులు అనుభవించలేదని, దేశానికి సేవ చేసిన గొప్ప మహనీయుడని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గం నుండి పదవులు మొదలుకొని తన జీవిత చర్మాంకం వరకు కూడ దేశానికి సేవ చేశారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వినారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి వెంకటరమణ, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉద్దీన్, తాసిల్దార్ కృష్ణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ నాయకులు బొల్లెద్దు వీరయ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ములకలపల్లి రాములు, నెమ్మది బిక్షం, నెమ్మది వెంకటేశ్వర్లు, చల్లమాల నరసింహారావు, డాక్టర్ రామ్మూర్తి, టిఎన్జీవోస్ జిల్లా ప్రెసిడెంట్ జానీ మియా, సెక్రటరీ దున్న శ్యామ్, గోపి, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు వివిధ సంఘాల నాయకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**శాలిగౌరారం :** శాలిగౌరారం లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాల వేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ తాటిపాముల పాపరాములు, నాయకులు, బట్ట చిన సైదులు,బట్ట శ్రీను, తాటిపాముల జానయ్య,చింత ధనుంజయ, బట్ట పెద్ద సైదులు,బట్ట నరసింహ, బట్ట కిరణ్,వెంకన్న, భిక్షం, బట్ట లక్ష్మీనారాయణ,బట్ట పీరయ్య,బట్ట రఘు,ఉపేందర్ జనార్ధన్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్వేశిపురం ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు ..

**అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**



**కనగల్:** మండలంలోని ధర్వేశిపురం (పర్వతగిరి) రేణుక ఎల్లమ్మ తల్లి సన్నిధిలోని అమ్మవారి కి ఆలయ ముఖ్య అర్చకులు నాగోజు మల్లాచారీ అర్చకత్వంలో ప్రాతః కాల నిజఅభిషేకంచేసి అలంకరణ, శ్రీ దేవి ఖడ్గ మాల నామవాళి విధానం తో విశేషం గా కుంకుమ పూజలు చేసి భక్తులకి దర్శన భాగ్యం కలిపించారు, దర్శనం చేసుకున్న భక్తులకి అమ్మవారి ఆశీస్సులు, తీర్ధ ప్రసాదం అందచేశారు

## తల్లి తండ్రిల విగ్రహాఆవిష్కరణ



**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలంలోని ఆకారం గ్రామానికి చెందిన వలిశెట్టి ముత్తమ్మ,వెంకయ్య భార్యాభర్తలు కొన్ని నెలలకి చనిపోగా వారి కుమారుడు వలిశెట్టి యాదయ్య 7 లక్షల రూపాయలు వెచ్చించి తల్లిదండ్రుల విగ్రహాలను ఏర్పాటు చేసి ఇట్టి విగ్రహాలను ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. తల్లిదండ్రుల విగ్రహాలను చేయించి ఇల్లుగా నిర్మించినా యాదయ్య దంపతులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వలిశెట్టి చంద్రకళ దశరథ, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ భద్రయ్య కారింగుల పాండు,అక్కినపల్లి లింగయ్య ,గద్దల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**జగ్జీవన్ రామ్ ఆశయాలు సాధించాలి: మందుల నాగయ్య**



**ప్రజా దీవెన ,కోదాడ:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన ఆశయాలను నేటి యువత సాధించాలని గుడిబండ గ్రామపంచాయతీ సర్పంచ్ మందుల నాగయ్య కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాదరెడ్డి లు అన్నారు ఆదివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సోమపొంగు గాంధీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు సందర్భంగా జగజ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా భారత దేశ ఉప ప్రధానిగా జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను నేటి యువత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఇర్లా జయసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇర్లా నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ ఎంఆర్పిఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు సురవరపు వంశీ, విగ్రహ దాత పులి తిరుపతి బాబు, సోంపంగు శ్రీను, సీఎం శ్రీను, ఇస్సాక్, పున్నయ్య, రామయ్య, బిక్షం, కరుణాకర్, మాదాసు నాగరాజు, కరుణాకర్ బాబు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## విలువలతో కూడిన విద్యను అందించే మంచి విద్యాసంస్థ తేజ విద్యాలయ: కుసుమ







**ప్రజా దీవెన ,కోదాడ:** విలువలతో కూడిన విద్యను అందించే మంచి విద్యాసంస్థ కోదాడ తేజ విద్యాలయ చిరునామాగా ఉందని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం కోదాడ కేఎల్ఆర్ లోని తేజ విద్యాలయ లో నిర్వహించిన భారతీయం 150 సంవత్సరాల వందేమాతరం సాంస్కృతిక వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యతోపాటు వినయ, విధేయతలు, క్రమశిక్షణ , బట్టి చదువులకు బదులుగా సృజనాత్మకంగా విద్యను నేర్పుతున్న పాఠశాల కోదాడలో ఉండడం గర్వకారణం అన్నారు. మంచి విద్యా సంస్థను నెలకొల్పిన రమా సోమిరెడ్డి లను అభినందించారు. ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డి మాట్లాడుతూ తమ విద్యాసంస్థలో విద్యను అభ్యసించిన ఎంతోమంది ఉన్నత లక్ష్యాలు సాధించారన్నారు. ఈ సందర్భంగా అతిథులను ప్రిన్సిపల్ రమా సోమిరెడ్డి శాలువా నమోంటాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్ కౌన్సిలర్స్ తోట జ్యోతి శ్రీనివాస్ స్థానిక కౌన్సిలర్ చీమ నరేష్ ఏజాజ్ పుర ప్రముఖులు తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని శుభ్రపరిచిన తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబు

**శభాష్ సాయిబాబు అంటున్న ప్రజలు**



**ప్రజా దీవెన... తుంగతుర్తి :** సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలోని జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని స్థానిక సర్పంచ్ మల్లెపాక సాయిబాబు నీళ్లతో కడిగి శుభ్రపరిచారు. అలాగే జగ్జీవన్ రామ్ విగ్రహంతో పాటు పక్కనే ఉన్న అంబేద్కర్ విగ్రహ పరిసరాలను స్థానిక గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి శుభ్రపరిచారు. విగ్రహానికి పూలమాలలు వేసి పత్రికల్లో రావాలని చూసే నేటి రోజుల్లో ముందుగా దుమ్ము ధూళితో కూడుకొని ఉన్న విగ్రహాన్ని బకెట్ తో నీరుని తీసుకువెళ్లి పరిశుభ్రంగా కడిగిన సాయిబాబా పనితీరు పట్ల తుంగతుర్తి గ్రామ వాసులు శభాష్ అంటున్నారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అట్టడుగు వర్గాల కోసం పోరాడిన వ్యక్తి అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సమాజంలో సత్ప్రవర్తన కలిగి మంచి ఉద్దేశంతో గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని నాడే గ్రామ సీమలన్నీ పారిశుద్ధ్యంతో అలాగే మిగతా అన్ని రంగాల్లో ముందుంటుందని అన్నారు. ఈ సందర్భంగా సాయిబాబు వెంట తుంగతుర్తి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో ఘనంగా ఎఐసిసి సభ్యులు రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ప్రజా దీవెన, తుంగతుర్తి:** రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను తుంగతుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య సారధ్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య మాట్లాడుతూ దివంగత నేత రాష్ట్ర మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున అలాగే సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. సర్వోత్తమ్ రెడ్డి మునుముందు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మరిన్ని ఉన్నత పదవులు అందుకుని ప్రజాసేవ లక్ష్యంగా పనిచేసిన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ మరింత మంచి పేరు తెచ్చుకోవాలని ఉన్నత పదవులు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, తుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, దేవాలయ చైర్మన్ సంజీవ, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన అజయ్ కుమార్, లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ ఆరాధనలు



**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం బైరవునిబండ గ్రామం లోని బాపిస్ట్ చర్చిలో మండల ఫాస్టర్స్ ఫెలోషిఫ్ ఆధ్వర్యంలో ఈస్టర్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శాంతి ర్యాలీ నిర్వహించారు.అనంతరం ప్రార్ధనలు జరిపారు. ఈ కార్యక్రమం లో ఫాస్టర్ గాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ వేముల వీరేశంకు టీ యూడబ్ల్యూజే ఘన సన్మానం

**ప్రజా దీవెన, నకిరేకల్:** ప్రభుత్వ విప్ గా నియమితులైన నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ను టీయూడబ్ల్యూజే నల్లగొండ జి ల్లా కమిటీ పక్షాన ఆదివారం ఘనం గా సన్మానించింది. ఈ సందర్భంగా ఆయనకు జర్నలిస్టులు శు భాకాం క్షలు తెలియజేస్తూ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టిం చాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జర్నలిస్టుల సమ స్యలపై ఆరా తీశారు. జర్నలిస్టుల సమస్యల్లో ప్రధానమైన అక్రెడి టేష న్ లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల విషయంలో ప్రభుత్వంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకునే వి ధంగా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్ర భుత్వ పరంగా అమలవుతున్న కార్యక్రమాలను ప్రజల్లోని తీసుకె ళ్లేందుకు సహకరించాలని కోరారు. అదే సమయంలో తనకు తాజాగా ప్రభుత్వంలో క్రియాశీలక పాత్ర పో షించే అవకాశం దక్కినందున జర్న లిస్టుల వ్యవస్థీకృత అంశాలను ప్ర భుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వర ప రిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీ యూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కా ర్యదర్శులు గుండగోని జయ శంకర్ గౌడ్, వీరస్వామి, ఎలక్ట్రానిక్ మీడి యా జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రామ సా యిలు, ఎంజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షు డు గాదె రమేష్, నకిరేకల్ నియోజ కవర్గ బాధ్యులు రమేష్, నరేష్ గౌ డ్ తదితరులు పాల్గొన్నారు.



## ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి




**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్::** సాంఘిక సంక్షేమ ,మైనారిటీ, వెనుకబడిన తరగతుల గురుకులాల సంక్షేమ పాఠశాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉ ద్యోగులకు ఉ ద్యోగ భద్రత కల్పించి 12 నెలల వేతనం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం డిమాండ్ చేశారు. ఆదివారం సిఐటియు కార్యాలయంలో వి లేకరులతో మాట్లాడుతూ తెలంగా ణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ, మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీల పరిధిలో దాదాపు 12 వేల మంది ఉద్యోగులు ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. వీరందరి సేవలను ఈనెల 23తో నిలిపివేస్తున్నప్పటికీ, తదుపరి సర్వీసుకు సంబంధించి స్పష్టత ఇవ్వకపోవడంతో వారిలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని అన్నారు. ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు కేవలం 10 నెలల వేతనాలు మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో వేసవి సెలవుల్లో వారు జీవనంకోసం ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ అంశంపై ఇప్పటికే పలుమార్లు మంత్రులు, ఉన్నతాధికారులను కలిసి 12 నెలల వేతనం ఇవ్వాలని కోరినప్పటికీ.. ప్రభుత్వం నుంచి స్పందన లేదని ఉద్యోగులు చెపుతున్నారని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రెగ్యులర్ ఉ ద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ వేతనాలు అంతంతమాత్రమే ఇస్తున్నారు. కనీసం ఉద్యోగ భద్రత కూడా లేదు. విద్యా సంస్థల్లో పనిచేసే వారి పరిస్థితి మరింత దారుణం. వారికి కేవలం 10 నెలల జీతాలు మాత్రమే ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఏడాదిలో 10 నెలలు ఇక్కడ పనిచేసి మిగిలిన రెండు నెలలు ఎక్కడ పనిచేయాలి. ఈ రకమైన వివక్షను ప్రభుత్వం వీడాలి. మానవీయకోణంలో ఆలో చన చేసి ఔట్సోర్సింగ్ ఉద్యో గుల కు భద్రత కల్పించాలని ఆయన వి జ్ఞప్తి చేశారు. ఈ విలేకరులు సమా వేశంలో సిఐటియు జిల్లా ఉ పాధ్య క్షులు దండెంపల్లి సత్తయ్య, సహా య కార్యదర్శి అవుట రవీందర్, జి ల్లా కమిటీ సభ్యులు సలివొజు సై దాచారి పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో ఘనంగా బాబు జగ్జీవ న్ రామ్ జయంతి వేడుకలు

**ప్రజా దీవెన,నకిరేకల్ :** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాచర్ల సైదులు మా దిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, శాస నసభ్యులు వేముల వీరేశం హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అ ర్పించారు. అనంతరం దళిత సం ఘాల ఆధ్వర్య0లో ప్రభుత్వ విప్ గా నియమాకమైన శాసనసభ్య లు వేముల వీరశంను గజమాలతో ఘనంగా సన్మానించారు. వేముల పుష్ప కళాబృందం పాటలు పాడి జగ్జీవన్ రామ్ కు నివాళులర్పిం చారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీ నివాస్, కమిషనర్ రంజిత్ కుమా ర్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పూజర్ల శంభయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిరేకంటి ఏసు పా దం, లింగాల వెంకన్న, నకిరేకంటి నరేందర్,పన్నాల రాఘవరెడ్డి, యా స కరుణాకర్ రెడ్డి, మురారిశెట్టి కృ ష్ణమూర్తి, గాజుల సుకన్య శ్రీని వా స్, దళిత సంఘాల నాయకులు ఏ ర్పుల తాజేశ్వర్, చెడిపల్లి కాశీరాం, నకిరేకంటి అంజయ్య, వంటెపాక అంబేద్కర్, గోస్కొండ రమేష్, గుం డ్లపల్లి నాగ రాజు, ఊట్కూరు శ్రీ ను, గుండ్లపల్లి యాదగిరి, యా తా కుల అంజయ్య, బొంబాయి శ్రీను, మొల్లూరి సునీల్, వంటె పాక వెం కన్న, చెట్టిపల్లి భాస్కర్, మార్షల్, తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: రైతులకు ప్రభుత్వం ఉందని ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతే పల్లి మండలంలోని ఇనుపాముల కొండ కిందిగూడెం, ఇనుప ముల,చే రు కుపల్లి, ఇప్పలగూడెం గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో ఆదివా రం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చింది. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రా మాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర పొందాలని చెప్పారు. రైతులు దళారులను ఆశ్రయించి ప్రైవేట్ గా అమ్ముకొని మోసపోవ ద్దని చెప్పారు.రైతులు ప్రభుత్వము అందిస్తున్న సదుపాయాలను పూ ర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్ర క్రి యను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని అధికారులకు ఆ దేశించారు.రైతులకు ఎలాంటి ఇ బ్బందులు కలగకుండా చర్యలుతీ సుకోవాలని సూచించారు.





## రైస్ మిల్లర్ల సమస్యలపై ఎమ్మెల్యే లకు వినతులు



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్లగొండ జిల్లాలోని రైస్ మిల్ య జమానులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఒక గొప్ప ఐక్య నిర్ణయం తీసుకున్నారు. నల్లగొండ, నకరి క ల్లు, దేవరకొండ, మిర్యాలగూడ ని యోజకవర్గాల నుంచి వచ్చిన మి ల్ ఓనర్లు అందరూ కలిసి తమ స మస్యలను ఒకే వేదికపై ఉంచాలని నిర్ణయించారు. ఈ క్రమంలో వారు సీనియర్ నాయకుడు, మాజీ మం త్రి కందూరు జానారెడ్డి, ఆయన కు మారుడు నాగార్జున సాగర్ ఎమ్మె ల్యే జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎ మ్మెల్యే వివిఎల్ఆర్ లను కలిసి తమ సమస్యలను వివరించారు.రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ధా న్యం దిగుమతి విషయంలో ఉన్న సవాళ్లు, మిల్లర్ల కు వస్తున్న ఇబ్బం దులను స్పష్టంగా వివరించారు. వారి సమస్యలను శ్రద్ధగా విన్న నా యకులు, “మీ సమస్యలను తప్ప కుండా ముఖ్య మంత్రి దృష్టికి తీసు కెళ్తామని , రైతులకు ఎలాంటి ఇ బ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇ చ్చారు. అంతేకాకుండా, సమస్యలు త్వర లోనే పరిష్కారమవుతాయని న మ్మకం కలిగించారు. భవిష్యత్తు లో రైతులు మరియు రైస్ మిల్ యజమానులు ఇబ్బందులు లేకుం డా సాగు, ధాన్యం కొనుగోలు ప్రక్రి య సాఫీగా సాగేందుకు ఈస మా వేశం ఒక కీలక అడుగుగా నిలి చిం ది. అలాగే, అప్పటివరకు మిల్లర్లు ధాన్యం దిగుమతిపై ఓర్పుతో వ్య వహరించాలని నాయకులు సూ చించారు.

## రైతు సమస్యలు పరిష్కరించాలి


**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగా రెడ్డి**



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి త్వరితగతిన కొనుగోలు చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎ మ్మె ల్యే జూలకంటి రంగారెడ్డి ప్ర భు త్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం తెలంగాణ రైతు సంఘం నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం దొడ్డి కొ మరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో రైతు భరోసా మూ డు విడతలు పెండింగ్ లో ఉన్న దని ఎకరా రెండు ఎకరాలు ఉ న్న వారికి ఇచ్చి చేతులు దులుపు కో వాలని ప్రభుత్వం చూస్తుందని ఆ రోపించారు. మూడు విడుదల రై తు భరోసా వెంటనే విడుదల చే యాలని, రైతు రుణమాఫీ అంద రికీ జరిగే విధంగా చూడాలని కోరా రు. అకాల వర్షాలు పడే సూచన ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తార్పల్స్ అందుబాటులో ఉంచాలని ధాన్యానికి సరిపడా బస్తాలు అందుబాటులో ఉంచాలని, రైతాంగానికి మంచినీరు ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు యుద్దాల వలన పేదలు అనేక విధాలుగా నష్టపోతున్నారని యుద్ధం వద్దు ,శాంతి ముద్దు అనే నినాదంతో భారత ప్రభుత్వం మోడీ అమెరికాతో సంప్రదింపులు జరిపి యుద్ధ నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువుల ధరలను అదుపులో ఉ ండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతు సంఘం రాష్ట్ర క మిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో రైతు సంఘం మహిళా వి భాగం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్ర మీల, జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, బండా శ్రీశైలం, చాపల మారయ్య , కత్తి శ్రీనివాస్ రెడ్డి మంగారెడ్డి సాగర్ల మల్లేష్ దేవిరెడ్డి అశోక్ రెడ్డి ఊర్మిళ, మల్లయ్య, నరసింహ పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్లగొండ మర్రిగూడ బైపాస్ రోడ్డు తో పాటు ఎన్జీ కళాశాల సమీ పంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహా లకు నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచ ర్ల భూపాల్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భం గా కన్చెర్ల భూపాల్‌రెడ్డి మాట్లా డు తూ బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చే యాలని కోరారు. ముఖ్యంగా యు వత ఆయన అడుగుజాడల్లో నడ వాలని, నగర సంక్షేమానికి సహక రించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తెయ్య గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కార్పొ రేటర్లు దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రా జశేఖర్, పెరిక యాదయ్య, పేర్ల మల్లేశ్వరి, అశోక్, రత్నగిరి తార కమ్మ శ్రీనివాస్, కుందూరు ప్రవీణ్‌రె డ్డి, బోనజడ్,లక్ష్మయ్య, పెరిక కర ణ్ జయరాజ్, యుగంధర్ రెడ్డి, బీ పంగి యాదయ్య, సింగం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఈస్టర్ పునరుద్ధాన ఆరాధన

**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్ల గొండ పట్టణం లోని పెద్ద బండలో ఈస్టర్ పునరుద్ధాన ఆరాధన గ్రేస్ ఎవాంజెలికల్ బాప్టిస్ట్ చర్చి సంఘ కాపరి =వజ. ఐతీ. కె. మోజెస్ అ ధ్య క్షతన ఆదివారం ఘనంగా జరి గింది. ఈస్టర్ వర్తమానాన్ని =వజ. కె. శాంతి వర్ధన్ అందించారు. ఈ పం డుగ సందర్భంగా సంఘ సభ్యులు మరియు సంఘ పెద్దలు ఎం. ఆ నందమయ్య, విలియం కేరి, సురే ష్, ఫిలిప్ రెడ్డి, శేఖర్, సుదర్శన్, ప్ర కాష్ తదితరులు పాల్గొని భ క్తిశ్ర ద్ధ లతో మరణము నుండి తిరిగి పున రుద్ధానుడై లేచిన యేసు క్రీస్తు ప్ర భువును ఆరాధించారు.



### క్లాక్ టవర్ సెంటర్‌లో..

నల్ల గొండ క్లాక్ టవర్ సెంటర్ లోని ఏం టి మరి సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఆదివారంఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి సందర్భంగా ఆచార్య జ్ఞాన మనోహర్ ముఖ్య ప్రసంగి కులుగా ప్రసంగిస్తూ మరణ భయం నుంచి మనిషి నడిపించడానికి యేసు పునరుద్దాడు అయ్యాడని యేసు శిలువ మరణం ద్వారా మన పాప భారముల నుండి విడిపించి మన కు నిత్యజీవము ప్రసాదించాలని అన్నారు. క్రీస్తు ప్రేమ ప్రపంచానికి చాటాలని బోధించారు. ఈ కార్యక్ర మంలో చర్చి పాస్టర్ ఎవరెన్ డాక్టర్ బంకా ప్రవీణ్ కుమార్, సంఘ అ ధ్యక్షుడు టీఎస్ క్రిస్టఫర్, సంఘ పె ద్దలు ఐ మాణిక్యం, ఎస్ ఆనంద ప్ర సాద్, అప్సలుమ్, మత్య గిరి, ఏ. ఆశయ్య, ఎలిజబెత్ నాగేశ్వర్ రా వు, టి. ఎలీషా, ఏ. నతనియేలు, కమిటీ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు. క్రీస్తు పునరుద్దాన ఆరాధన నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్ లోని ఏంటి మరి సెల్ఫ్ సపోర్టింగ్ తెలు గు బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ఈ స్టర్ వేడుకలు ఘనంగా జరిగా యి సందర్భంగా ఆచార్య జ్ఞాన మనో హర్ ముఖ్య ప్రసంగికులుగా ప్రసం గిస్తూ మరణ భయం నుంచి మని షి నడిపించడానికి యేసు పునరు ద్దాడయ్యాడని యేసు శిలువ మ రణం ద్వారా మన పాప భార ముల నుండి విడిపించి మనకు నిత్యజీవము ప్రసాదించాలని అన్నారు. క్రీస్తు ప్రేమ ప్రపంచానికి చాటాలని బోధించారు. ఈ కార్యక్ర మంలో చర్చి పాస్టర్ ఎవరెన్ డాక్టర్ బంకా ప్రవీణ్ కుమార్, సంఘ అధ్యక్షుడు టీఎస్ క్రిస్టఫర్, సంఘ పెద్దలు ఐ మాణిక్యం, ఎస్ ఆనంద ప్రసాద్, అప్సలుమ్, మత్య గిరి, ఏ. ఆశయ్య, ఎలిజబెత్ నాగేశ్వర్ రావు, టి. ఎలీషా, ఏ. నతనియే లు, కమిటీ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.





# బెంగళూరు గెలుపు

## చెలరేగిన డేవిడ్, దేవ్‌దత్





బెంగళూరు: మాజీ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ వేదికలు మారినా.. తమ ఆటతీరు ఇంతే అన్నట్టుగా సాగుతోంది. పేలవ బౌలింగ్‌తో నిరాశపరుస్తూ హ్యాట్రిక్ ఓటములతో పట్టికలో అట్టడుగున నిలిచింది. అటు డిఫెండింగ్ చాంపియన్ రాయల్స్ చాలెంజర్స్ బెంగళూరు మాత్రం తమ జోరును కొనసాగిస్తోంది. ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో బెంబేలెత్తించిన రజత్ సేన 43 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 3 వికెట్లకు 250 పరుగులు చేసింది. డేవిడ్ (25 బంతుల్లో 3 ఫోర్లు, 8 సిక్సర్లతో 70 నాటౌట్), దేవ్‌దత్ పడిక్కళ్ (29 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 50), రజత్ (19 బంతుల్లో 1 ఫోర్, 6 సిక్సర్లతో 48 నాటౌట్), సాల్ట్ (30 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 46) అదరగొట్టారు. ఆ తర్వాత ఛేదనలో చెన్నై 19.4 ఓవర్లలో 207 పరుగులకు ఆలౌటైంది. సర్ఫరాజ్ (25 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 50), ప్రశాంత్ (29 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్‌తో 43), ఒవర్టన్ (16 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 37) మాత్రమే రాణించారు. భువనేశ్వర్‌కు మూడు.. క్రునాల్, అభినందన్, డఫీలకు రెండేసి వికెట్లు దక్కాయి. టిమ్ డేవిడ్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

### సర్ఫరాజ్ ఒక్కడే..:

సీఎస్‌కే భారీ ఛేదనలో సర్ఫరాజ్ ఇన్నింగ్స్ మాత్రమే హైలైట్‌గా నిలిచింది. సీనియర్ ఓపెనర్లు శాంసన్ (9), రుతురాజ్ (7)లతో పాటు ఆయుష్ (1) తొలి మూడు ఓవర్లలోనే వెనుదిరిగారు. ఈ స్థితిలో సర్ఫరాజ్ ఎడాపెడా షాట్లతో ఆకట్టుకున్నాడు. అతడి జోరుకు పవర్‌ప్లేలో జట్టు 77/4 స్కోరుతో నిలిచింది. అలాగే తను 24 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కానీ అదే స్కోరుపై వెనుదిరగడంతో జట్టు జోరుకు బ్రేక్ పడింది. దూబే (18) కూడా విఫలం కాగా, యువ బ్యాటర్ ప్రశాంత్ మాత్రం ఆర్‌సీబీ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. ఒవర్టన్ కూడా వేగం కనబర్చడంతో ఏడో వికెట్‌కు 57 రన్స్ చేరాయి. స్వల్ప వ్యవధిలోనే వీరు వెనుదిరగడంతో చెన్నైకి దారులన్నీ మూసుకుపోయాయి.

### బాదుడే బాదుడు:

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు ఇన్నింగ్స్ నెమ్మదిగా సాగి క్రమేపీ రాకెట్ వేగాన్ని అందుకుంది. డెత్ ఓవర్లలో టీమ్ డేవిడ్, రజత్ పటీదార్ విధ్వంసం కారణంగా ఐదు ఓవర్లలోనే 97 పరుగులు సమకూరడం విశేషం. తొలి మూడు ఓవర్లు చెన్నై బౌలర్లు నియంత్రించినా ఆ తర్వాత చేసేదేమీ లేకపోయింది. తొలి వికెట్‌కు 37 పరుగులు జత చేశాక ఓపెనర్ విరాట్ ఐదో ఓవర్‌లో వెనుదిరిగాడు. ఆ తర్వాత సాల్ట్‌తో జత కలిసిన దేవ్‌దత్ స్కోరులో వేగం పెంచాడు. ముఖ్యంగా పవర్‌ప్లే ముగిశాక బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. దీంతో రెండో వికెట్‌కు 37 బంతుల్లోనే 56 పరుగుల భాగస్వామ్యం ఏర్పడింది. 13వ ఓవర్‌లో రజత్ 6, దేవ్‌దత్ 6,4,4తో 23 పరుగులు లభించాయి. 28 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేశాక దేవ్‌దత్ వెనుదిరిగాడు. కానీ ఆ తర్వాత రజత్, డేవిడ్ బాదుడుకు స్కోరు దూసుకెళ్లింది. ఖలీల్ ఓవర్‌లో 6,4,6తో రజత్ 19 రన్స్ రాబట్టగా, ఇక 19వ ఓవర్‌లో 6,2,4,6,6,6తో డేవిడ్ 30 రన్స్ రాబట్టడంతో 21 బంతుల్లోనే ఫిఫ్టీ కూడా పూర్తయ్యింది.

### స్కోరుబోర్డు

బెంగళూరు: సాల్ట్ (సి) నూర్ (బి) దూబే 46, విరాట్ (సి) దూబే (బి) అన్షుల్ 28, దేవ్‌దత్ (బి) ఒవర్టన్ 50, రజత్ పటీదార్ (నాటౌట్) 48, టిమ్ డేవిడ్ (నాటౌట్) 70, ఎక్స్‌ట్రాలు: 8; మొత్తం: 20 ఓవర్లలో 250/3; వికెట్ల పతనం: 1-37, 2-93, 3-151; బౌలింగ్: ఖలీల్ 4-0-37-0, హెన్రీ 3-0-36-0, అన్షుల్ 4-0-52-1, నూర్ 4-0-49-0, ఒవర్టన్ 3-0-42-1, దూబే 2-0-30-1.

చెన్నై: శాంసన్ (సి) దేవ్‌దత్ (బి) డఫీ 9, రుతురాజ్ (సి) దేవ్‌దత్ (బి) డఫీ 7, మాత్రే (సి) రజత్ (బి) భువనేశ్వర్ 1, సర్ఫరాజ్ (స్టంప్) జితేశ్ (బి) క్రునాల్ 50, కార్తీక్ (సి) అభినందన్ (బి) క్రునాల్ 6, దూబే (సి) జితేశ్ (బి) అభినందన్ 18, ప్రశాంత్ (సి) రజత్ (బి) భువనేశ్వర్ 43, ఒవర్టన్ (సి సబ్) బెథెల్ (బి) సుయాష్ 37, అన్షుల్ (నాటౌట్) 19, నూర్ (సి) విరాట్ (బి) భువనేశ్వర్ 8, హెన్రీ (సి) సాల్ట్ (బి) అభినందన్ 2; ఎక్స్‌ట్రాలు: 7; మొత్తం: 19.4 ఓవర్లలో 207 ఆలౌట్. వికెట్ల పతనం: 1-9, 2-10, 3-30, 4-77, 5-84, 6-108, 7-165, 8-178, 9-190, 10-207. బౌలింగ్: డఫీ 4-0-58-2, భువనేశ్వర్ 4-0-41-3, అభినందన్ 3.4-0-30-2, క్రునాల్ 3-0-36-2, సుయాష్ 4-0-21-1, షెఫర్డ్ 1-0-19-0.

# లఖ్‌నవూ ఉత్కంఠ విజయం

## మెరిసిన పంత్.. వణికించిన షమి

## 5 వికెట్లతో హైదరాబాద్ చిత్తు

## క్లాసెన్, నితీశ్ పోరాటం వృథా



హైదరాబాద్ : రిషభ్ పంత్ (50 బంతుల్లో 9 ఫోర్లతో 68 నాటౌట్) అర్ధ శతకంతో అదరగొట్టగా.. షమి (2/9) నిప్పులు చెరగడంతో.. ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) బోణీ చేసింది. ఆదివారం ఉత్కంఠభరితంగా జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 5 వికెట్ల తేడాతో లఖ్‌నవూ చేతిలో పరాజయం పాలైంది. తొలుత హైదరాబాద్ 20 ఓవర్లలో 156/9 స్కోరు చేసింది. క్లాసెన్ (41 బంతుల్లో 62), నితీశ్ కుమార్ (33 బంతుల్లో 56) అర్ధ శతకాలు వృథా అయ్యాయి. షమి, ప్రిన్స్, అవేశ్ ఖాన్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. ఛేదనలో లఖ్‌నవూ 19.5 ఓవర్లలో 160/5 స్కోరు చేసి గెలిచింది. మార్‌క్రమ్ (45) రాణించాడు. హర్ష్ దూబే రెండు వికెట్లు పడగొట్టాడు. సన్‌రైజర్స్ పతనాన్ని శాసించిన షమి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు. ఒడిదొడుకులు ఎదురైనా..: లక్ష్యం కోసం బరిలోకి దిగిన లఖ్‌నవూకు ఓపెనర్లు మార్‌క్రమ్, మార్ష్ (14) తొలి వికెట్‌కు 37 పరుగుల భాగస్వామ్యంతో మెరుగైన ఆరంభాన్నిచ్చారు. మార్ష్‌ను మలింగ అవుట్ చేయడంతో.. వన్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ పంత్ చిన్నచిన్న భాగస్వామ్యాలతో జట్టును గెలిపించాడు. రెండో వికెట్‌కు మార్‌క్రమ్‌తో కలసి 40 పరుగులు జోడించిన పంత్.. ఆయుష్ బదోని (12)తో మూడో వికెట్‌కు 35 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. పూరన్ (1) రనౌట్ కాగా.. సమద్ (16), ముకుల్ (2 నాటౌట్) సహకారంతో పంత్ జట్టును గెలుపు గీత దాటించాడు. ఆఖరి ఓవర్‌లో విజయానికి 9 పరుగులు కావాల్సి ఉండగా.. రిషభ్ మూడు బౌండ్రీలతో మ్యాచ్‌ను ముగించాడు.

### టాప్ ఢమాల్..:

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్.. షమి దెబ్బకు విలవిల్లాడింది. ఓపెనర్లు అభిషేక్ (0), హెడ్ (7)ను అవుట్ చేసిన షమి ఆరంభంలోనే షాకిచ్చాడు. కెప్టెన్ ఇషాన్ కిషన్ (1)ను ప్రిన్స్ బౌల్డ్ చేయగా.. లివింగ్‌స్టోన్ (14)ను దిగ్వేష్ అవుట్ చేయడంతో హైదరాబాద్ 26/4తో పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. ఈ దశ లో క్లాసెన్, నితీశ్ ఐదో వికెట్‌కు 116 పరుగుల భాగస్వామ్యంతో జట్టుకు గౌరవప్రద స్కోరు అందించారు. సన్‌రైజర్స్‌కు ఐదోవికెట్ లేదా అంతకంటే లోయర్ ఆర్డర్‌లో ఇదే అత్యధిక భాగస్వామ్యం. మనోహర్-క్లాసెన్ జోడీ ఆరో వికెట్‌కు 99 పరుగులు చేసింది.

### స్కోరుబోర్డు

సన్‌రైజర్స్: హెడ్ (సి) మార్‌క్రమ్ (బి) షమి 7, అభిషేక్ (సి) సిద్దార్థ్ (బి) షమి 0, ఇషాన్ (బి) ప్రిన్స్ 1, లివింగ్‌స్టోన్ (సి) పంత్ (బి) దిగ్వేష్ 14, క్లాసెన్ (సి) పంత్ (బి) అవేశ్ 62, నితీశ్ (సి) ప్రిన్స్ (బి) సిద్దార్థ్ 56, అనికేత్ (నాటౌట్) 2, హర్ష్ దూబే (బి) అవేశ్ 0, శివాంగ్ (బి) ప్రిన్స్ 5, హర్షల్ (రనౌట్/పంత్) 4; ఎక్స్‌ట్రాలు: 5; మొత్తం: 20 ఓవర్లలో 156/9; వికెట్ల పతనం: 1-1, 2-8, 3-11, 4-26, 5-142, 6-144, 7-144, 8-151, 9-156; బౌలింగ్: షమి 4-0-9-2, దిగ్వేష్ రాఠీ 4-0-46-1, ప్రిన్స్ 4-0-34-2, సిద్దార్థ్ 4-0-29-1, అవేశ్ ఖాన్ 4-0-36-2.

లఖ్‌నవూ: మార్‌క్రమ్ (సి) లివింగ్‌స్టోన్ (బి) శివాంగ్ 45, మార్ష్ (సి) నితీశ్ (బి) మలింగ 14, పంత్ (నాటౌట్) 68, ఆయుష్ (స్టంప్) ఇషాన్ (బి) దూబే 12, పూరన్ (రనౌట్/ఇషాన్) 1, సమద్ (సి) లివింగ్‌స్టోన్ (బి) దూబే 16, ముకుల్ (నాటౌట్) 2; ఎక్స్‌ట్రాలు: 2; మొత్తం: 19.5 ఓవర్లలో 160/5; వికెట్ల పతనం: 1-37, 2-77, 3-102, 4-105, 5-139; బౌలింగ్: హర్ష్ దూబే 4-0-18-2, నితీశ్ 1-0-14-0, ఉనాద్కట్ 3.5-0-50-0, ఎషాన్ మలింగ 4-0-30-1, హర్షల్ పటేల్ 3-0-16-0, శివాంగ్ 4-0-30-1.

# అక్కినేని కోడలు శోభిత కొత్త సాహసం.. షాక్ లో ఫ్యాన్స్!



ఈ మధ్యకాలంలో హీరోయిన్లు కాస్త సమయం దొరికితే చాలు వెకేషన్ కి వెళ్లి ఎంజాయ్ చేయడమే కాకుండా అక్కడ సాహసాలు కూడా చేస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. అందులో భాగంగానే అక్కినేని కోడలు, శోభిత ధూళిపాల తాజాగా చేసిన సాహసం చూసి అభిమానులు సైతం నోరెళ్ళబెడుతున్నారు. అసలు ఆమె ఎందుకు అంత సాహసం చేసింది అనే కామెంట్లు వ్యక్తం చేస్తున్నారు. అసలు విషయంలోకి వెళ్తే తాజాగా శోభిత ధూళిపాల తన సినిమా షూటింగ్ నుండి కాస్త విరామం దొరకడంతో వెకేషన్ కి వెళ్ళిపోయింది. అందులో భాగంగానే జలాంతర్గామిలోకి ప్రవేశించిన ఈమె అక్కడ అందమైన దృశ్యాలను క్యాప్చర్ చేసి వాటిని తన ఫోన్ లో భద్రంగా పొందుపరిచింది. ఇకపోతే చల్లని గాలులకు సముద్రపు అందాలను వీక్షిస్తూ ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఆ ఫోటోలు సోషల్ మీడియాలో అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.. చాలా రోజుల తర్వాత ఇలా ఇన్స్టాగ్రామ్ లో షిప్పులో విహరిస్తూ షేర్ చేసిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇక అలా సముద్రంలోకి ఆమె సాహసోపేతంగా దూకడం చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. 1993 మే 13న వేణుగోపాలరావు, శాంతారావు దంపతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలిలో జన్మించింది శోభిత. బ్రాహ్మణ కుటుంబం విశాఖపట్నంలోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్లో, విశాఖ వ్యాలీ స్కూల్లో తన స్కూల్ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన ఈమె.. ముంబై యూనివర్సిటీ, హెచ్ ఆర్ కాలేజ్ లో కామర్స్ అండ్ ఎకనామిక్స్ పూర్తి చేసింది. సాంప్రదాయ నృత్యాలైన భరతనాట్యం, కూచిపూడి లలో కూడా శిక్షణ తీసుకుంది శోభిత. చదువుకునే సమయంలోనే మోడల్గా తన కెరీర్ ను మొదలుపెట్టిన శోభిత.. 2013లో మిస్ ఇండియా అందాల పోటీలలో పాల్గొని రెండవ స్థానాన్ని దక్కించుకుంది. 2013లో జరిగిన మిస్ ఎర్త్ ఇండియా అందాల పోటీల్లో భారతదేశం తరపున పాల్గొనింది ఈ ముద్దుగుమ్మ. 2016లో అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించిన రామన్ రాఘవ్ 2.0 చిత్రం ద్వారా నటిగా ఇండస్ట్రీకి పరిచయమైన ఈమె అడివి శేష్ హీరోగా, మహేష్ బాబు నిర్మించిన మేజర్ సినిమాలో కీలకమైన పాత్ర పోషించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక తర్వాత బాలీవుడ్ లోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పించిన శోభిత ఎప్పుడైతే నాగచైతన్యతో ప్రేమలో పడిందో అప్పటినుంచి భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది.నాగచైతన్య సమంత నుంచి విడిపోయిన తర్వాత శోభితతో ప్రేమలో పడడం.. రెండేళ్ల ప్రేమాయణం తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని 2024 డిసెంబర్లో పెళ్లి చేసుకున్నారు. ఇక ప్రస్తుతం అక్కినేని కోడలిగా చలామణి అవుతూ ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్న ఈమె.. అటు సినిమాలతో పాటు ఇటు సిరీస్ లు కూడా చేస్తూ మరింత పాపులారిటీ సొంతం చేసుకుంది.



## దిశాపటానీ 'జ్యూసీ' అందాలు

బాలీవుడ్ గ్లామర్ డాల్ దిశా పటానీ తన అద్భుతమైన ఫిజిక్- బోల్డ్ ఫ్యాషన్ సెన్స్‌తో మ-రోసారి సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఇటీవల జరిగిన ఒక పాపులర్ ఫ్యాషన్ ఈవెంట్‌లో దిశా తన సరికొత్త లుక్‌తో అందరినీ మంత్రముగ్ధులను చేసింది. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం ఇన్‌స్టాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా దిశా ధరించిన బ్లాక్ కలర్ డిజైనర్ డ్రెస్ ఈ వేడుకకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచి నెటిజన్లను కట్టిపడేస్తోంది. ఈ ఈవెంట్ కోసం దిశా పటానీ -జ్యూసీ- అనే థీమ్‌తో రూపొందించిన బ్లాక్ కలర్ డిజైనర్ అవుట్‌ఫిట్‌ను ఎంచుకుంది. ఈ డ్రెస్ లో పర్ఫెక్ట్ కర్వ్స్‌ను ఎలివేట్ చేస్తూ అత్యంత స్టైలిష్‌గా రిస్కీ బోల్డ్ డిజైన్ తో ఆకర్షిస్తోంది. నెటెడ్ ఫ్యాబ్రిక్- రివీలింగ్ కట్స్‌తో ఉన్న ఈ డ్రెస్సులో దిశా అందాల ఎలివేషన్ మరో లెవల్ లో ఉ ందనడంలో సందేహం లేదు. నెటిజన్లు ఈ బ్యూటీ గ్లామర్ ట్రీట్‌కు ఫిదా అవుతున్నారు. ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న దిశా ఈ బ్లాక్ డ్రెస్సులో మరింత కాన్ఫిడెంట్ గా కనిపించింది. ర్యాంప్‌పై దిశా పటానీ హొయలు పోయిన తీరు ఈ ఈవెంట్‌కే హైలైట్‌గా నిలిచింది. దిశా అలా హొయలొలికిస్తూ నడుచుకుంటూ వస్తుంటే కెమెరా కళ్లన్నీ అటు వైపే.. దిశా తనదైన శైలిలో క్యాట్ వాక్ చేస్తూ, చిరునవ్వులు చిందిస్తూ ఇచ్చిన పోజులు కుర్రకారు కంటికి కునుకు పట్టనీకుండా చేస్తున్నాయి. ఫ్యాషన్ ప్రియులు దిశా బాడీ లాంగ్వేజ్ ని దిశా స్టైలింగ్ ని ప్రశంసిస్తున్నారు. ఈ ఫోటోషూట్ కి సంబంధించిన వీడియోలు ఇన్‌స్టాలో లక్షలాది వ్యూస్‌తో దూసుకుపోతున్నాయి. వరుస ఫోటోషూట్‌లతోనే కాకుండా క్రేజీ ప్రాజెక్టులలేవీ లేవు. దిశా పటానీని చివరిగా తెలుగు ఆడియెన్ కల్కి 2898 ఏడి, కంగువ చిత్రాలలో వీక్షించారు. మళ్లీ ఎప్పుడు ఈ భామ సౌత్ లో కనిపిస్తుందో వేచి చూడాల్సి ఉంది. ఫ్లాపుల కారణంగా.. అటు హిందీలో ఈ భామ కెరీర్ అంతంత మాత్రంగానే సాగుతోంది. మొత్తానికి సినిమా ఆఫర్లు ఏవీ లేకపోయినా, సోషల్ మీడియా గ్లామర్ షోలతో దిశా పటానీ ప్రస్తుతం టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. -జ్యూసీ- అందాలతో తాజా ఈవెంట్లో దిశా చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. ఫ్యాషన్ రంగాన్ని ఏలుతూనే సినిమా రంగంలో తన కెరీర్ ని చక్కదిద్దుకునే పనిలో ఉంది ఈ బ్యూటీ.



## జపాన్‌లో రష్మిక మందన్నా రేర్ రికార్డు!

అదృష్టం అంటే రష్మిక. రష్మిక అంటే అదృష్టం. అన్నట్లు ఆమె కెరీర్ లో ఎలా ఎదిగారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. అదృష్టంతో పాటు ప్రతిభ కూడా తోడవ్వడంతో భారతీయ చలన చిత్ర పరిశ్రమలో అమ్మడు వేగంగా ఎదిగింది. ఈ నేపథ్యంలో తాజాగా రష్మిక మందన్నా కీర్తి కిరీటంలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం చేరింది. జపాన్ రాజధాని టోక్యోలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే క్రంచీ రోల్ అనిమే అవార్డ్స్ 2026 వేడుకకు అమ్మడిని ప్రెజెంటర్‌గా ఆహ్వానం అందుకున్నారు. ఈ వేదికపై వరుసగా రెండోసారి అవార్డులను అందజేయనున్న తొలి భారతీయ నటిగా రష్మిక సరికొత్త రికార్డును సృష్టించింది. అనిమే సంస్కృతికి జపాన్ పెట్టింది పేరు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులున్న అనిమే రంగంలో ఇచ్చే అవార్డులకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.. 2024లో జరిగిన వేడుకలో రష్మిక తొలిసారి పాల్గొని ఆశ్చర్యపరిచారు. తాజాగా మరోసారి మే లో జరగబోయే 10వ వార్షికోత్సవ వేడుకకు కూడా ఆమెను ప్రెజెంటర్‌గా ఎంపిక చేయడం విశేషం. ఇది ఆమె గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. రష్మికకు వ్యక్తిగతంగా కూడా అనిమే ని ఎంతో గౌరవిస్తారు. ఆమె చిన్నప్పటి నుండి జపనీస్ యానిమేషన్ చిత్రాలను, సిరీస్‌లను ఎంతో ఆసక్తిగా చూసేవారు. ముఖ్యంగా నరుటో వంటి సిరీస్‌లు తనకెంతో ఇష్టమని పలు సందర్భాల్లో సోషల్ మీడియా వేదికగా పంచు కు న్నారు. తనకు ఇష్టమైన రంగంలోనే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల రష్మిక హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వేడుక ద్వారా ఆమె హాలీవుడ్ , జపనీస్ సినీ దిగ్గజాలతో వేదికను పంచుకోనున్నారు. రష్మిక సినిమాలకే పరిమితం కాకుండా అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరించడం, ఇలాంటి గ్లోబల్ ఈవెంట్లలో పాల్గొంటూ రష్మిక తన పరిధిని విస్తరించుకుంటున్నారు.

## ప్రభాస్ మళ్లీ షారుక్ ఖాన్‌తో ఢీ అంటాడా?



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో మరోసారి భారీ బాక్సాఫీస్ పోరుకు రంగం సిద్ధమయ్యే అవకాశం ఉ ందా?అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. గ్లోబల్ స్టార్ ప్రభాస్ - బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్ మరోసారి థియేటర్ల వద్ద తలపడే అవకాశం ఉందన్నది ప్రాథమిక సమాచారం. గతంలో ఇద్దరు హీరోలు నటించిన-సలార్- - -డంకీ- చిత్రాల మధ్య జరిగిన హోరాహోరీ పోరును తలపించేలా? ఈసారి -ఫౌజీ - -కింగ్- చిత్రాల మధ్య క్లాష్ ఉంటుందా? అన్న సందేహాలు బలపడుతున్నాయి.ప్రస్తుతం షారుక్ ఖాన్ నటిస్తోన్న క్రేజీ యాక్షన్ ఎంటర్టైనర్ -కింగ్- చిత్రాన్ని డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా విడుదల చేసేందుకు రెడీ అవుతున్నారు. అధికారికంగా రిలీజ్ ను కూడా ప్రకటించారు. ఈ సినిమాతో షారుక్ కుమార్తె సుహానా ఖాన్ వెండి తెరకు పరిచయం అవుతుంది. దీంతో షారుక్ కింగ్ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. బాలీవుడ్ వర్గాల్లో ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మరోవైపు ప్రభాస్ - హను రాఘవపూడి కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న పీరియాడిక్ డ్రామా -ఫౌజీ- షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమాను ముందుగా ఆగస్టు లో రిలీజ్ చేయాలనుకున్నారు. ఇప్పటికే అదే తేదీకి యూనిట్ కట్టుబడి ఉంది. కానీ చిత్రం అప్పటికీ పూర్తికాకపోతే గనుక దసరా కానుకగా అక్టోబర్‌లో విడుదల చేయాలని ప్లాన్ బీని కూడా సిద్ధం చేసి పెట్టుకున్నారు. అయితే భారీ విజువల్ ఎఫెక్ట్స్ , నిర్మాణ విలువల కారణంగా షూటింగ్ ఆలస్యమైతే ప్లాన్ సీ ని అమలు చేయాలని చూస్తున్నారు. అక్టోంబర్ నుంచి డిసెంబర్ నెలకు వాయిదా వేసే అవకాశం ఉందని ఇండస్ట్రీ టాక్. నిజంగా -ఫౌజీ- అక్టోబర్ నుండి డిసెంబర్‌కు మారితే షారుక్ -కింగ్- సినిమాకు గట్టి పోటీ తప్పదు. ఫౌజీని కూడా క్రిస్స్ కానుకగానే రిలీజ్ చేస్తారు. గత ఏడాది క్రిస్మస్ సమయంలో -సలార్- - -డంకీ- మధ్య ఎలాంటి పోటీ నెలకొందో తెలిసిందే. -సలార్- డిసెంబర్ 22న రిలీజ్ అయితే ఆ ముందు రోజే అంటే డిసెంబర్ 21న రిలీజ్ అయింది. కానీ ఈ పోటీలో ప్రభాస్ భారీ వసూళ్లతో పైచేయి సాధించారు. తాజాగా మళ్ళీ అదే పండుగ సీజన్‌లో ఇద్దరు సూపర్ స్టార్స్ తలపడితే? బాక్సాఫీస్ వద్ద వార్ తప్పదు. ముఖ్యంగా తెలుగు, హిందీ మార్కెట్లలో థియేటర్ల కేటాయింపు విషయంలో పెద్ద యుద్ధమే జరగొచ్చు. సింగిల్ లాంగ్వేజ్ అంటూ -ధురంధర్- విసిరిన సవాల్ ను టాలీవుడ్ నుంచి ప్రభాస్ తీసుకునే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. షారుక్ కూడా తక్కువేం కాదు. ప్రభాస్ పై అప్పర్ హ్యాండ్ తనదే అవ్వడం కోసం చేయాల్సిన ప్రయత్నాల్ని చేస్తాడు. అందులో ఎలాంటి సందేహం లేదు.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA